ఆంధ్రా సేఫ్ కంపెనీ
విజయవాడ-1
బ్రాంచీలు
ఏలూరు రోడ్ — విజయవాడ-2
మెయిన్ రోడ్ * వీరాలు.
ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు, ఆఫీసు ఫర్నిచరు, మొదలగునవి.. అనేక సంవత్సరములనుభవంతో తయారు చేసి ఇవ్వబడును.
నేడే సంప్రదించండి!
ఫోన్-2002

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 155

కె. వీరాస్వామి గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

శుక్రవారం 6-9-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రాష్ట్రంలో మంత్రుల సంఖ్య తగ్గదని

ముఖ్యమంత్రి హామీ

మంత్రివర్గం చిన్నది కావడమే ఇందుకు కారణమని వివరణ

కామరాజ్ పథకం అమలులో రెండో జాబితా

ఒక్క ప్రధానికే తెలుసునట

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 5 :

కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేసేందుకు ఉద్దేశించిన కామరాజ్ పథకం అమలు మూలంగా రాష్ట్ర మంత్రుల సంఖ్య తగ్గదని, పంజాబ్ వంటి రాష్ట్రాలలో మంత్రిమండలి చాలా పెద్దదిగా వున్నందున, అక్కడ మాత్రమే ఈ తగ్గింపు వర్తిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు తెలియజేశారు. ఆంధ్ర మంత్రివర్గం పెద్దదికాదని, కనుక తగ్గింపు అవసరం లేదని చెప్పారు.

ఇంకా కొందరుముఖ్యమంత్రులను, ఇతర మంత్రులను, రాజీనామా చేయవలసిందిగా కోరుతూ ప్రధానమంత్రి ఏదయినా వర్తమానాన్ని పంపడంచేసే అవకాశం వున్నదా? అని అడగగా తమకు ఆ సంగతి తెలియదన్నారు. ప్రధానమంత్రి ఒక్కరే ఆ విషయమై చెప్పగలరనీ, అందువలన స్పష్టం చేశారు. కామరాజ్ పథకం ప్రస్తుతం వర్తించేది పెద్దసంఖ్యలో మంత్రులుగల రాష్ట్రాలకు మాత్రమేనని వివరించారు. ఇంకా ఇలా అన్నారు.

"ఆంధ్రకాంగ్రెసు ప్రముఖులలో ఒకరయిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి పార్టీ పీఠానికై తమ సంసిద్ధతను తెలుపుతూ నాకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు వ్రాశారు. శ్రీ బ్రహ్మయ్యతో కలసి రాష్ట్రమంతటా పర్యటిస్తానని కూడా తెలిపారు. ఆయన మొదట నెల్లూరుజిల్లాలోని తమ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఈ పర్యటన గావిస్తారు"

"ఢిల్లీనుంచి ఆదేశంవస్తే రాజీనామా చేయడానికు నా మంత్రివర్గంలో అంతా సిద్ధంగా వున్నారు పార్టీ పీఠానికు ప్రతి ఒక్కరూ చిలా ఆశక్తిలో వున్నారు, ఎవరు పార్టీపదవికి పూనుకోవాలి ఎవరు అందుకు తగినవారు, అన్నది నిర్ణయించవలసినవారు ప్రధాన మంత్రి, కేంద్ర పార్లమెంటరీబోర్డు."

"మంత్రివర్గం మరీ చిన్నదిగా వుండటం మంచిదికాదు ఆయాశాఖలకు తగిన న్యాయం చేకూర్చడం సాధ్యంకాదు ఉదా: శ్రీసుబ్రహ్మణ్యం మద్రాసుమంత్రిగా వున్నప్పుడు ఎన్నో శాఖలు ఆయనకు వచ్చిచేరాయి అందువల్ల అన్నిటికి న్యాయం చేకూర్చలేకపోయామని ఆయనే అంగీకరించారు."

తమ సంసిద్ధతను తెలుపుతూ నాకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు వ్రాశారు. శ్రీ బ్రహ్మయ్యతో కలసి రాష్ట్రమంతటా పర్యటిస్తానని కూడా తెలిపారు. ఆయన మొదట నెల్లూరుజిల్లాలోని తమ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఈ పర్యటన గావిస్తారు"

"ఢిల్లీనుంచి ఆదేశంవస్తే రాజీనామా చేయడానికు నా మంత్రివర్గంలో అంతా సిద్ధంగా వున్నారు పార్టీ పీఠానికు ప్రతి ఒక్కరూ చిలా ఆశక్తిలో వున్నారు, ఎవరు పార్టీపదవికి పూనుకోవాలి ఎవరు అందుకు తగినవారు, అన్నది నిర్ణయించవలసినవారు ప్రధాన మంత్రి, కేంద్ర పార్లమెంటరీబోర్డు."

"మంత్రివర్గం మరీ చిన్నదిగా వుండటం మంచిదికాదు ఆయాశాఖలకు తగిన న్యాయం చేకూర్చడం సాధ్యంకాదు ఉదా: శ్రీసుబ్రహ్మణ్యం మద్రాసుమంత్రిగా వున్నప్పుడు ఎన్నో శాఖలు ఆయనకు వచ్చిచేరాయి అందువల్ల అన్నిటికి న్యాయం చేకూర్చలేకపోయామని ఆయనే అంగీకరించారు."

అల్లూరి మృతి

తమిళనాడుకాంగ్రెసు అధ్యక్షుని విచారం

హైదరాబాదు, సెప్టెంబరు 5 :

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కృష్ణస్వామి ఒక సందేశము పంపుతూ దేశభక్తుడు, స్వాతంత్ర్యవీరుడు అల్లూరిమృతికి తమ గాఢసంతాపమును వెల్లడించారు.

శ్రీ అల్లూరిమృతికి సంతాపము తెలుపుతూ పంపిన సందేశములో ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి తంతీ భ్యాకముగా పెట్టి గ్రాములను పంపుతున్నాయి. వాటి అన్నిటినీ పి. సి. సి కార్యాలయం శ్రీ అల్లూరి జ్ఞేష్ఠకుమారుడు శ్రీ సుభాష్ చంద్రబోస్‌కు అందజేస్తున్నారు.

డాక్టరు అచ్చమాంబ విజయవాడనుండి పంపినతంతిలో "అల్లూరిమృతి దేశానికి తీరని లోటు" అని అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ద్వారా శ్రీ మురార్జీ, శ్రీ శీ అల్లూరి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం కార్యనిర్వాహకులు, సిబ్బంది కూడా శ్రీ అల్లూరి మృతికి సంతాపము వెల్లడించారు. 'కీర్తిశేషులు యువతరము వారికి ఉద్దేశ్యపూర్వకముగా కలిగించిన నాయకునిగా' తీర్మానములో పేర్కొన్నారు.

సెహ్రూ బంధుప్రియత్వం: శ్రీ పాటిల్ విమర్శ

ప్రధానికి వ్రాసిన లేఖలో విజయలక్ష్మి, ఇందిరాగాంధీలపై ప్రస్తావన

బొంబాయి, సెప్టెంబరు 5 :

మాజీ ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కేంద్రమంత్రి మండలినుండి నిష్క్రమించిన తర్వాత శ్రీ నెహ్రూతో సవాలుచేసే ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు తెలుస్తున్నది. అనేక విషయాలపై తమ అభిప్రాయాలను విపులీకరిస్తూ వారు యిటీవల ప్రధానికి ఒక లేఖ వ్రాసినట్లు తెలిసింది.

ప్రధాని రాజీనామాలను అంగీకరిస్తూ ఆరుగురు కేంద్ర మంత్రులకు వేర్వేరుగా ఉత్తరాలు వ్రాశారు. అందులో వారు మంత్రులుచేసిన సేవలను ప్రస్తుతించారు. ప్రధాని ఉత్తరానికి బదులుగా శ్రీ పాటిల్ ఈలేఖ వ్రాశారు.

ప్రస్తుత సమస్యలపై వారు తమ అభిప్రాయాలను వెల్లడి చేసినట్లు శ్రీ పాటిల్ ప్రన్నహిత వర్గాలద్వారా తెలుస్తున్నది. వారు ఉపయోగించిన కొన్నిపదాలు ప్రధానిని స్వల్పంగా మందలిస్తున్న ధోరణిలో ఉన్నాయంటున్నారు.

తమ యౌవ్జ్జీవిత కాలంలో తాము కాంగ్రెసు సంస్థకు పాటుపడే వ్యక్తిగానే ఉంటూ వచ్చామని ఎంతో కష్టపడి పనిచేసిన వెనుకవాయకత్వాన్ని, ప్రభుత్వంలో ఒక స్థానాన్ని పొందగల్గామని శ్రీపాటిల్ వ్రాశారు. సంస్థకు తాము ఎన్నడూ దూరంగా లేమని ఇప్పుడు సంస్థకోసం పరికొత్తగా కృషి చేయవలసిన 'ప్రత్యేక' అవసరం తమకు లేదని వారు తెల్పారు.

ప్రధానికి సవాళ్లు

తమకు అంటే సంబంధంలేని విషయాలను గురించి కూడా శ్రీ పాటిల్ తమ లేఖలో ప్రస్తావించారు. సమితి సర్వప్రతినిధి సమావేశానికి హాజరయే భారత ప్రతినిధివర్గానికి శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను నాయకురాలిగా నియమించటం గూర్చి, ఒక అధికార హోదాలేకుండా శ్రీమతి ఇందిరా గాంధీ ప్రస్తుత్వం నిర్వహిస్తున్న పాత్రను గురించి వారు ప్రశ్నించారు

శ్రీ పాటిల్ దోరణి లోక్‌సభలో అనిశ్చితి స్థితిపై చర్చించేటప్పుడు డా. లోహియా చేసిన ప్రసంగాన్ని పోలివున్నది. అయితే డా. లోహియా ప్రసంగమంత ఘాటుగా లేదు,

పదవులు విరమిస్తున్న మంత్రులకు పార్లమెంటు సభ్యులు యిచ్చిన విందుకు ఆయన హాజరుకాలేదు. తమ యీ నిష్క్రమణ తాత్కాలికంగా మాత్రమేనని కొంతకాలం తర్వాత తాము తిరిగి మంత్రిమండలిలో ప్రవేశిస్తామని వారు సన్నిహిత స్నేహితులకు, అభిమానులకు తెల్పినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసును పునరుజ్జీవింపజేసే తమ కార్యక్రమాన్ని వారు బొంబాయిలో, ఇతరత్రా ప్రారంభించినట్టు తెలుస్తున్నది కాంగ్రెసులో వ్యాపారస్థులను అధికసంఖ్యలో చేర్చివేసే ఉద్యమానికి వారు పూనుకున్నారు.

వ్యాపారులు కాంగ్రెసులో చేరితే సంస్థలో కమ్యూనిస్టులు చొరబడకుండా నిరోధించటం సాధ్యమవుతుందని శ్రీ పాటిల్ భావిస్తున్నారు. దేశభద్రతకు ఆపద నిర్మాణమైన ఈ తరుణంలో పరిపాలించే పార్టీలో వ్యాపారులు మాటకు విలువ ఉండటం అవసరం అని అన్నారు.

సంస్థలో వచ్చిచేరిన కమ్యూనిస్టులను తొలగించటానికి సత్వర చర్యలు, గట్టి చర్యలను తీసుకోవాలని కూడా వారు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. (ఎ. పి. ఐ.)

జిన్నూరుకు అల్లూరి కుటుంబం ప్రయాణం

హైదరాబాద్, సెప్టెంబరు 5: కీర్తిశేషులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి భార్య శ్రీమతి అన్నపూర్ణమ్మ కుటుంబము వారు ఉదయము కారులో జిన్నూరు వెళ్లి పోయారు. వారి కుమారుడు సుభాష్ చంద్రబోస్, అల్లుడు శ్రీ పి. రాజగోపాలరాజు నాయకులు అయిన తరువాత జిన్నూరు వెడతారు.

యెమెన్‌లో సమితి ఏర్పాట్లకు భద్రతపాటు

సమితి కార్యాలయం (న్యూయార్క్), సెప్టెంబర్ 5: సౌదీ అరేబియా, సమైక్య అరబ్ రిపబ్లిక్ యెమెన్ ఒప్పందంలో కొన్ని మరతులను నెరవేర్చలేదని సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ నిన్న భద్రతామండలిలో వెల్లడిచేశారు.

సమైక్య అరబ్ రిపబ్లిక్ విమానదాడులు వంటి సైనికచర్యలను కొనసాగిస్తూనే ఉన్నదని సౌదీ అరేబియా వైపు కూడా సమితిగస్తీ బృందానికి యెమెన్ రాచసైన్యాల అధీనంలో ఉన్న ప్రాంతానికి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఆహారాన్ని ట్రక్కులు, ఒంటెద్వారా తీసుకునివెళ్ళటం కనబడిందని వారు తెల్పారు.

యెమెన్‌లో సమితి పరిశీలకబృందం పని చేపట్టే వ్యవధి నేటితో పూర్తి అయినప్పటికీ ఇంకా పైన ఖర్చును తాము భరిస్తామని సౌదీ అరేబియా, సమైక్య అరబ్ రిపబ్లిక్ హామీయివ్వటంతో బృందం అచట తనపని కొనసాగిస్తున్నదని వారు చెప్పారు,

బృందం నాయకుడు సీడెన్ ప్రతినిధి శ్రీ ఫిన్‌హార్న్ పదవికి రాజీనామా యివ్వటంతో బృందం పర్యవేక్షించేవనుల నిప్పుడు భారత ప్రతినిధి, ఉథాంట్‌కు సైనిక సలహాదారుయిన బ్రిగేడియర్ దిఖియే పర్యవేక్షిస్తున్నారు.

బృందాన్ని కొనసాగించే విషయంలో శ్రీ ఉథాంట్ స్వయంగా నిర్ణయం తీసుకుంటారో లేక గతంలో వలె రష్యా ఈ విషయం పరిశీలనకు భద్రతామండలికి సమావేశపరుస్తారో అన్నదానిపై ఆధారపడివుంటుందని సీడెన్ పరిశీలకులు అన్నారు.

యెమెన్ సమస్య నలిపోద్దులోని సదా ప్రాంతంలో యుద్ధం తగ్గినజాడలేదని పరిశీలించిందంటే సమితి బృందం పరిశీలనం సాధ్యం కావటంలేదని శ్రీ ఫిన్‌హార్న్ అన్నారు.

అరబ్ పబ్లిక్ సైన్యాలు యెమెన్‌లో తొలగింపబడుతున్నాయి. వాటి తక్కువ సంఖ్యలో తిరిగి సైన్యాలను ప్రవేశపెట్టటం కూడా కనబడుతున్నది.



ఢిల్లీలో ప్రపంచ ఫెడరలిస్టుల మహాసభలో ప్రసంగించడానికివచ్చిన మాజీ బ్రిటిష్ ప్రధాని శ్రీ అట్లీ

75 వ జన్మదినోత్సవ సందర్భాన....

రాష్ట్రపతికి దేశవిదేశ [illegible]ల శుభాకాంక్షలు

[illegible] నుంచికూడా సందేశం

[illegible]ంబర్ 5: రాష్ట్రపతి [illegible] రాధాకృష్ణన్ 75 వ జన్మదినోత్సవం పురస్కరించుకొని దాదాపు 700 మంది పురప్రముఖులు నేటి ఉదయం మొగల్ గార్డెన్స్‌కువెళ్ళి వారికి శుభాభినందనలు అందజేశారు.

పార్లమెంటు సభ్యులు, పౌరులు పెద్దలు దేశ అధ్యక్షుడికి పుష్పాంజలిచ్చి "చిరంజీవి కావా"లని దీవించారు; భగవంతుని ప్రార్థించారు.

మొగల్ ఉద్యానవనంలో ఇంగ్లీషు,సంస్కృతంతోసహా వివిధభాషలలో పద్యాలు పఠించారు; గేయాలు గానంచేశారు.

అంతకుముందు ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ప్రధాని నెహ్రూ, మంత్రులు రాజ్యరథసారథిని దర్శించారు. నిజానికి అందరి కంటెముందు రాధాకృష్ణ పండితునికి శుభాకాంక్షలు అందజేసింది వారి స్వంత సిబ్బంది, వారి (సిబ్బందియొక్క) కుటుంబ సభ్యులూను.

విదేశాలనుంచి సందేశాలు

చైనాతోసహా అనేకదేశాల రాజ్యాధినేతలు అభినందన సందేశాలు పంపారు.

చైనా అధ్యక్షుడు తన సందేశంలో మిమ్మల్ను 75 వ జన్మదినోత్సవంనాడు అభినందించడం నాకెంతో గౌరవప్రదమైన విషయం. మీకు ఆయురారోగ్యాలు సమృద్ధిగా వుండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

రుమేనియా, దక్షిణ వియత్‌నామ్, బల్గేరియా మున్నగుదేశాలనుంచి కూడా ఇట్టి శుభాకాంక్షలు అందినవి.

భారత త్రివిధబలాధిపతులు కూడారాష్ట్రపతి, భారతసాయుధదళాల సుప్రీం కమాండర్ అయిన డాక్టర్ రాధాకృష్ణన్‌కు అభినందన సందేశాలు పంపారు.

పదాతిదళాధినేత జనరల్ జె. ఎన్. చౌధురి "మీరు తలపెట్టే కార్యక్రమములెల్ల జయమొందుగాక అని తన సందేశంలో పేర్కొన్నారు.

"దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో మీ అమూల్యమైన మార్గదర్శకత్వం అనేక సంవత్సరాలు లభించగలదని ఆశిస్తున్నా"మని నౌకాదళాధినేత వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్ అన్నారు. వైమానిక బలాధినేత ఎయిర్ మార్షల్ ఇంజినీర్ కూడా అట్టి ఆశాభావాన్నే వ్యక్తపరిచారు.

సమావేశాలు వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 5 : మునిసిపల్ కార్పొరేషన్ విద్యాసమితి, ప్రదేశ సంఘము, ప్లానింగ్‌సంఘము నిన్న సమావేశమైన్నప్పుడు కార్యక్రమం నిర్వహించకుండా వాయిదాపడి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు మృతికి సంతాపము తెలుపుతూ తీర్మానముచేశాయి.

ఆక్సీయి సంఘంకూడా శ్రీ అల్లూరి, శ్రీ గురుస్వామి మృతికి సంతాపము తెలుపుతూ తీర్మానముచేసి కార్యక్రమం నిర్వహించకుండా సమావేశాన్ని వాయిదావేశారు.

చైనా సైనిక పాటవం తగ్గుదల

వాషింగ్టన్, సెప్టెంబర్ 5 :

రష్యాతో విభేదాలు ఏర్పడినందున చైనా సైనికపాటవం బాగా దెబ్బ లింటున్నట్లు యిక్కడికి రహస్య సమాచారం అందింది.

చైనాకు రష్యా సైనిక సామాగ్రి రవాణా కూడా బాగా తగ్గిపోతున్నట్లు తెలియవచ్చింది. 1960 కు ముందు-రష్యా, చైనాల మధ్య స్నేహపూర్వతలు వున్నప్పుడు చైనాకు వున్నన్ని ప్రథమశ్రేణి జెట్ ఫైటర్ విమానాలు నేడులేవని రూఢిగా తెలియవచ్చింది. చైనా వైమానిక దళాభివృద్ధికి ఇంతవరకు రష్యామే సహాయం చేస్తూ వున్నది. ఇప్పుడు పెకింగ్‌కు 2500 జెట్ ఫైటర్ విమానాలు, బాంబర్ విమానాలు వున్నట్లు అంచనా వేశారు. అయితే వీటిలో చాలాభాగం పాతబడిపోయినవి. విడిభాగాలకు చైనా రష్యా పై ఆధారపడవలసి వున్నది.

అత్యాధునికమైన మిగ్-21 (రష్యన్)) విమానాలు చైనాకు వున్నవా అన్నది యింకా సందేహాస్పదమే. వీటిని రష్యా ఈజిప్టుకు, ఇండోనేషియాకు ఈ వరకే సప్లయిచేసి వున్నది. విమాన కమ్యూనిస్టు వైమానిక శక్తి కొరియా, ఫార్మోజాలో వుంచబడిన అమెరికా ఎఫ్-104 తరగతి విమానశక్తికి తీసికట్టేనంటున్నారు.

చైనా భారత్‌పై తిరిగి దాడిజరిపినా, తన విమానాలను దాడిలో వినియోగించినా అమెరికన్ ఎఫ్-104 విమానాలు భారత్‌కు రక్షణ నిస్తవి.

ఆయుధ నిర్మాణంలోకూడా చైనాశక్తి తగ్గిపోయిన నిదర్శనలు కానవస్తున్నవి.

ఆయుధాలు, మందుగుండు వినియోగం జాగ్రత్తగా పొదుపుగా సాగాలని ఒక ఉత్తరువు కూడా జారీ అయినట్లు తెలస్తున్నది. దాడి చెయ్యడంకంటె దాడినుంచి రక్షించుకొనడంలో తర్ఫీదుపొందాలనే నియమంకూడా అమలులోకి వచ్చినదట. పెట్రోల్ శిక్షణకాలం, విన్యాసాల కాలంకూడా తగ్గించబడింది. ఇదంతా చైనా సైనిక పాటవం తగ్గినదనడానికి నిదర్శనాలు.

చాంగ్‌కైషేక్ కుమారుడు, జాతీయ చైనా ప్రభుత్వంలో పోర్టుఫోలియో లేని మంత్రి జనరల్ చాంగ్‌చింగ్‌కు, అమెరికా అధ్యక్షుడు కెనెడీ త్వరలో చర్చలు జరుపబోతున్నారు అప్పుడు కమ్యూనిస్టు చైనా పైనికపాటవం గురించి చర్చిస్తారు.

శ్రీ బ్రగ్‌కువాన్ సెప్టెంబర్ ఆరువేదీన యిక్కడకు వస్తున్నారు. 1953 తర్వాత యిక్కడకురావడం ఇదే మొదటిసారి. చాంగ్‌కైక్ తర్వాత ఈయనే అధికారస్వీకారం చెయ్యగలరని ఎనుకొంటున్నారు.

ఇది ఇలా వుండగా కోమింటాంగ్ చైనా వారు ఇతర దేశాలలో బెలూనులు వదలడం వంటి కవ్వింపువార్తలు సాగిస్తున్నారు. చైనా (రిపబ్లిక్)పై దాడి ఆలోచనలు పెట్టుకోవలదని అమెరికనులు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ నేవున్నారు.

ఒకవేళ అంతర్యుద్ధమేవస్తే, మాస్కో, పెకింగ్‌లు తిరిగి ఏకమౌతవని వాషింగ్టన్ అభిప్రాయపడుతున్నది.

కమ్యూనిస్టుప్రభుత్వం పటిమ యిప్పుడు క్షీణదశలో వున్నదని, ఇంతటి శక్తిహీనత ముప్పెన్నడూలేదని కోమింటాంగ్ వారు గమనించివున్నారు. కమ్యూనిస్టు ఆక్రమిత చైనాను తిరిగి పశ్చరచుకోడానికి కృషి చేస్తేనే మావ్‌సేటుంగ్ అస్త్రశస్త్ర నిర్మాణ యత్నానికి అవరోధ మేర్పడుతుందని కూడా వారు అభిప్రాయపడుతున్నారు.

గ్రామోద్యోగులపై స్థానిక అధికారుల నిరంకుశత్వం

రుణకోసం రెవిన్యూమంత్రికి విజ్ఞప్తి : ఢిల్లీకి రాయబారం పోవాలని ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబర్ 5 :

ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం తాలూకు ప్రతినిధివర్గం ఒకటి రాష్ట్రంలోని గ్రామోద్యోగుల కష్టనిష్ఠురాలను గురించి కేంద్రమంత్రులకు విన్నవించుకునే నిమిత్తం త్వరలో ఢిల్లీకి బయలు దేరిపోతున్నది.

తమ కష్టనష్టాలతోపాటువీరు సుప్రీంకోర్టు తీర్పువల్ల గ్రామోద్యోగ వ్యవస్థలో ఏర్పడిన అవ్యవస్థనుగూర్చికూడా వీరు అక్కడి పెద్దలకు విన్నవించుకుంటారు.

ఈ విషయాన్ని వెల్లడిచేస్తూ గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. వీరభద్రరావు ఇంకా ఈ విధంగా ఒక ప్రకటన చేస్తున్నారు : గ్రామోద్యోగుల సమస్యలను గూర్చి సెప్టెంబరు రెండవవారంలో విశాఖపట్నంలో జరుగనున్న గ్రామోద్యోగుల మహాసభలో చర్చలు జరుగుతాయి. మహాసభను రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రారంభిస్తారు. న్యాయమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతవహిస్తారు.

స్థానిక ఉద్యోగుల చర్యలవల్ల గ్రామోద్యోగులు బహు సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. ప్రభుత్వం గ్రామోద్యోగులందరి తాత్కాలికంగా జీతాలలో కొన్ని హెచ్చింపులు చేసింది. తెలంగాణాలో ఈ జీతాలు ఒక పద్ధతిలో దేవు. ఆక్కడగూడా ఈ హెచ్చింపులు అనుపర్తిస్తాయి. అయినా కొంతమంది గ్రామోద్యోగులు ఈ హెచ్చింపులు ప్రకారం జీతాలు పుట్టడంలేదు. వారిలో కొందరు. ఈవాం గ్రామాల ఉద్యోగులు గనక, కొందరు ప్రభుత్వం ఇంకా పరిశీలనకొని గ్రామాలలో పనిచేస్తున్నారు. గనుక, వారికి ఈ హెచ్చింపులు పట్టదని స్థానిక అధికారులు అంటున్నారు

"కాని ప్రభుత్వం ఉత్తర్వులో ఈ తారతమ్యం ఎంచబడలేదు. గ్రామోద్యోగులకు ఇచ్చిన ఈ సౌకర్యమే అల్పంగావుంది. అయినా గ్రామోద్యోగులను తృప్తిపరచడం కోసమే ఈ హెచ్చింపులు—జీతం హెచ్చింపే హెచ్చింపులు—జరిగిందని మేమంతా భావిస్తున్నాము.

"ఇది ఒకటి. రెండోది స్థానిక అధికారులు గ్రామోద్యోగులు ఏమిచెప్పుకుంటారో వినకుండానే గ్రామోద్యోగులపై జరిమానాలు విధిస్తున్నారు. రాజ్యాంగం ప్రకారంచూచినా, ఆ అధికారులు, ఆ ఉద్యోగులు ఏమి చెప్పుకునేది వినవలసివుంది. ఇట్లా రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులుగూడా గ్రామోద్యోగులకు లేకుండా చేయబడుతున్నారు. ఈ స్థానికాధికారులు (గ్రామోద్యోగులపై సాగిస్తున్న జులుం యొక్క వివరాలను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకురావడంగూడా జరిగింది. కొన్ని సందర్భాలలో ఈ స్థానికాధికారులు గ్రామోద్యోగుల ఉద్యోగాలనుగూడా రద్దుచేశారు. ప్రభుత్వానికి ఈ అక్రమ చర్యలనుగూర్చి విన్నవించుకోగా కొందరికి తిరిగిఉద్యోగాలు ఇచ్చారు గాని, వారికి రావలసిన జీతాలను మాత్రం ఇంతవరకు చెల్లించడంమాత్రం జరగడంలేదు

"అందువల్ల నేను రెవిన్యూ మంత్రికి స్థానికాధికారులు ఆ క్రమ చర్యలనుగూర్చి వివరణ జరిపించి, రాజ్యాంగ రీత్యా వారికి సంరక్షణను చేకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేసున్నాను."

చైనారాయబారి కార్యాలయం ముందు రష్యాలో ప్రదర్శనలు

పెకింగ్ ఆగ్రహం: ఇనుముందు ఇట్టివి జరక్కుండా చూడాలని వాదం

పారిస్, సెప్టెంబరు 4: నిన్న మాస్కోలో 20 మంది రష్యన్ పౌరులకుపైగా చైనా దౌత్యప్రతినిధివర్గ కార్యాలయం ఎదురుగా చైనా వ్యతిరేక ప్రదర్శన జరిపారని చైనీయులను రెచ్చగొట్టటమే వారి ఉద్దేశం అని సనచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఆ వార్త ఇచటికుండి తెలుపడింది. ప్రదర్శకులలో స్త్రీలు, పురుషులు ఉన్నారని, స్థానిక కాలమానంప్రకారం మధ్యాహ్నం 1 గంటకు ఈ ప్రదర్శన జరిగిందని, చైనాను రెచ్చగొట్టటానికిగాను ముందుగా ఆలోచించుకొని ప్రదర్శనకు పూనుకున్నారని వార్తాసంస్థ ఆరోపించింది.

రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ఈ విషయాన్నిగూర్చి తీవ్రంగా ఆలోచించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలన జరుగనివ్వమని మేమీ యిస్తామని చైనా దౌత్య ప్రతినిధివర్గం కోరింది.

ప్రదర్శకులు చైనా దౌత్య కార్యాలయం ప్రవేశించబడిని చేతులు, చేతులు కలిపి తిరుగారని, "మేము చావటాని కిష్టపడం," "మాకు యుద్ధంవద్దు" "సిగ్గు సిగ్గు చైనా," అంటూ ఏకకంఠంతో నినాదాలు చేశారని, కొందరుమంది ప్రదర్శకులు కార్యాలయం ప్రహరీపై తమ పిడికిళ్ళలో గుద్దారని, సనచైనా వార్తాసంస్థ వెల్లడి చేసింది.

ప్రదర్శకులు మాస్కో విశ్వవిద్యాలయానికి చెందిన భౌతికశాస్త్ర విద్యార్థులనికూడా వార్తాసంస్థ పేర్కొంది.

ముగ్గురు రష్యన్ పోలీసుభటులు ప్రదర్శనను తిలకిస్తూ నిలబడ్డారని వార్తాసంస్థ పేర్కొన్నది.

ఇది చైనాను రెచ్చగొట్టే చర్య అని వీరివల్ల ఉభయదేశాలమధ్య తిరిగి చేటు కలుగగన్నదని ఉభయదేశాల సంబంధాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉన్నదని చైనా దౌత్య ప్రతినిధివర్గం రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖకు మౌఖికంగా విజ్ఞప్తి చేసింది.

అశోక్ మెహతా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: బ్యాంకాక్ సమితి సర్వప్రతినిధి సభలో పాల్గొనే భారత ప్రతినిధివర్గ సభ్యులుగా శ్రీయుతులు అశోక్ మెహతా, ఎస్. ఎస్. మోరే, ఎం. ఆర్. షెల్వాంకర్‌లకు స్థానం కల్పించబడుతుంది. శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకురాలు. వీరందరిపేర్లు ఇవాళ ప్రకటించారు.

క్రీడారంగం

లాయిన్స్‌కు భారత హాకీజట్టు పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: లాయిన్స్ (ఫ్రాన్సు)లో జరిగే అంతర్జాతీయ హాకీ టోర్నమెంటులోపాల్గొనేందుకుగాను భారత హాకీజట్టు నేడిక్కడనుంచిబయలు దేరి వెళ్ళింది.

భారతజట్టు సభ్యులు శ్రీ నెహ్రూను వారి బసలో సిన్న ఉదయం కలుసుకొన్నారు.

అనంతరం, రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ అధ్యక్షతను హాకీ ఆటగాళ్ళ గౌరవార్థం విందుజరిగింది.

శ్రీ నరిందర్ జిత్‌సింగ్‌నాయకత్వాన కలజట్టు న్యూఢిల్లీనుంచి బొంబాయివెళ్ళింది. బసవ తేదీ గురువారంనాడు బొంబాయినుంచి నైరోబీ (క్విన్యా) వెడుతున్నది.

సెప్టెంబర్ 28 వ తేదీనుంచి లాయిన్స్‌లో హాకీ టోర్నమెంటు ప్రారంభమౌతుంది.

వచ్చేయేడు టోకియోలో జరుగనున్న ప్రపంచం ఒలింపిక్స్‌కు ఈ హాకీపోటీల అనుభవం, హాకీకి సంబంధించినంతవరకు, రిహార్సల్‌వంటిది.

ప్రక్క ప్రక్కల ప్యాసింగ్, పాముసడక పులోగతి యెత్తులమార్పు, పూర్వపు స్వీయరక్షణ పద్ధతులకు స్వస్తిచెప్పి, ఠాటీగా ఎదుటపడి దున్నుకు పోవడమనే కొత్తవ్యూహాన్ని మన ఆటగాళ్ళు ఈసారి అనుసరవ బోతున్నారు.

పాక్-భారత్‌లపోటీ లేదు

లాయిన్స్ టోర్నమెంటులో భారత్-పాకిస్తాన్‌లు పరస్పరం పోటీ పడడంలేదు. ఒక్కొక్కటీము ఏడేసి మ్యాచీలలో పాల్గొంటుంది. గోలు సగటుబట్టి విజేతలను నిర్ణయిస్తారు.

సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ ఆరవ తేదీ వరకు పోటీలు జరుగుతవి.

భారత్ పంచశీలను నాశనం చేస్తోందట

బర్మా కమ్యూనిస్టుపార్టీ విమర్శ: చైనాకు మద్దతు

రంగూన్, సెప్టెంబరు 3: బర్మా కమ్యూనిస్టుపార్టీ అధిక సంఖ్యాకర్షం భారత చైనా సరిహద్దు వివాదంలో చైనాను సమర్థిస్తున్నట్లు, అణ్వస్త్ర పాటవపరీక్షల పాక్షిక నిషేధం ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నట్లు, విభిన్నసాంఘిక, సిద్ధాంత వ్యవస్థలుకల రాజ్యాలమధ్య సహజీవనంకోరుతూ సోషియలిస్టు ప్రధాని శ్రీ నెహ్రూచేత అనుసరిస్తున్న విధానాన్ని అర్థం చేసుకోలేక పోతున్నట్లు ఈవలే వెల్లడి అయింది.

అధికారంలోఉన్న విప్లవకుండలిలో మంతనాలు జరుపనున్న బర్మా కమ్యూనిస్టుపార్టీ శాంతి ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ థాట్ నేడు ఇక్కడ విలేకరుగోష్ఠిలో మాట్లాడుతూ, చైనా పంచశీల సూత్రాలను అవరిస్తోందనీ, పెట్టుబడిదారుల ప్రాబల్యానికి లొంగి, విదేశీపెట్టుబడి స్థావరాలను అనుమతించి భారతదేశం ఆ సూత్రాలను నాశనంచేస్తోందనీ అన్నారు.

అణ్వస్త్ర పాటవపరీక్షల పాక్షిక నిషేధం ఒప్పందంవల్ల అణ్వాయుధాల నిర్మూలనం జరుగకపోగా భూగర్భ పరీక్షలను అనుమతించిందనీ, పై పెచ్చు ఆ ఒప్పందాన్ని రద్దుచేసుకునే అవకాశంకూడా లేదనీ ఆయన విమర్శించారు.

విభిన్న సాంఘిక, సిద్ధాంత వ్యవస్థలుకల రాజ్యాలు శాంతియుత సహజీవనం సాగించవచ్చునన్న శ్రీ కృశ్చేవ్‌వాదాన్ని ఆయన హేళన చేశారు.

మైసూరులో అధికార భాషగా కన్నడం

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, సెప్టెంబరు 3: మైసూరు శాసనసభలో ముఖ్యమంత్రి నేడు అధికార భాష బిల్లును ప్రతిపాదించారు. బిల్లు లక్ష్యాలను, ప్రతిపాదన కారణాలను వివరిస్తూ, భారత రాజ్యాంగం ప్రకారం 1965 జనవరి 26 తరువాత శాసన మండలిలో ఇంగ్లీషుభాషను ఉపయోగించరాదని, శాసనసభ కార్యక్రమాల నిర్వహణకు కన్నడము, హిందీ భాషలను లేదంగా ఇంగ్లీషును ఉపయోగించటం కూడా అవసరమని భావించబడినదని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప చెప్పారు. కన్నడాన్ని అధికార భాషగా ఉపయోగించే విషయమై, ప్రభుత్వం నియమించిన సంఘం సిఫార్సుల మేరకు చాలా చర్యలు తీసుకోబడినవి.

పోటీ నుంచి తొలగింపు

ఇంగ్లండు టెస్టు క్రికెటర్ కాలిన్ కౌడ్రే-1963 క్రికెట్ టెస్టులకు బి. బి. సి. రేడియో వ్యాఖ్యాతలబృందంలో ఒకరుగా చేరారు. —యు. పి. ఐ.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, సెప్టెంబరు 7

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని: (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీత శిక్షణ (విజవాడనుండి రిలే) 7-30 బృందగానం 7-45 దేశభక్తిపాటలు 8-15 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము కార్మికుల (రేయర్సు) నాటక 1-00 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే) 1-30 లలిత సంగీతం ఘటసాల మల్లిక్ పి సీత ఎ సత్యవతి 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా., 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి. 3-30 బాలానందం పిల్లల కార్యక్రమము 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 సవరన్ ఉర్దూలో కార్యక్రమము 7-15 బ్యాడ్మింటన్ 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-30 బి వలె 7-45 విజయవాడవలె 8-00 (ఉర్దూ) ప్రసంగము 8-10 నిరామ సంగీతం 8-15 అంగ్ల ప్రసంగం 8-25 నిరామ సంగీతం 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 నిరామ సంగీతం 8-45 పరిణయ పత్రం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 లలిత భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

(2521 మీ. 89.42 మీ.)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49 02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన, వి. బి. కనకదుర్గ: వయొలిన్ 2-30 ప్రసార సమాప్తి. 3-30 ఎ వలె 4-00 ప్రసార సమాప్తి:

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వ్రతంగము (విజయవాడనుండి రిలే) 7-40 నిరామ సంగీతం 7-45 ఎ వలె 8-00 లయ విన్యాసం 8-15 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-25 నిరామ సంగీతం 9-30 ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము ముత్తయ్య భాగవతార్ కృతులు 8-15 దేశభక్తిగేయాలు 8-30 చిలకలపూడి వెంకటేశ్వర శర్మ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 భారతదేశం: చైనాభూతం, 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన, బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమము స్త్రీల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పుస్తక సమీక్ష వాణిజ్యసోమయాజులు 7-40 నిరామ సంగీతం 7-45 సాంఘ్యరికి సదస్సుల సమీక్ష 8-00 ఫీల్మ్ సంగీతం 8-15 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం చైనా భూతం 9-25 పల్లెపాట 9-30 అఖిలభారత సంగీతం కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రాడల్‌గర్ 7-00 అరుళ్ వాక్కు మత గ్రంథ పఠనం 7-05 వాద్యసంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ వాతావరణ సూచన 7-15 త. వా. 7-30 మయూరం కె. ఎ వేణుగోపాల అయ్యర్ 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

1-00 కదంబం 1-30 గానసుధ 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన గీతసుధ 2-00 త. వా. 2-10 వాద్య గోష్ఠి 2-25 ఎస్. ఇ. సుబ్రహ్మణ్యం 3-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 పిళాపురం సత్యనారాయణ క్లారినెట్ 6-05 ప్రాంతీయ శ్రేయిదిగల్ 6-15 శ్రేయిదికురిప్పుగల్ 6-20 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 నుటిలా అమృతరామన్ 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-40 వేణువు సుబ్బరామన్ 9-00 చిత్రగానం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాసు ఎ వలె 7-15 సుప్రభాతం, సంస్కృత కార్యక్రమం 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 1-00 ఎ వలె 1-40 గీతమంజరి 2-00 ప్రసారసమాప్తి 3-30 ముత్తుకుమరియల్ 4-20 ఆంగ్ల కార్యక్రమం 5-00 ప్రసార సమాప్తి.

(211.3, 60.98. మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు 6-30 కార్యక్రమ వివరణ 6-35 పిళాపురం సత్యనారాయణ క్లారినెట్ 7-15 సంగీతమాం 7-30 నాటిక తమిళం (తిరుచ్చి నుండి రిలే) 8-15 వాద్య సంగీతం 8-30 మయూరం కె. వి. వేణుగోపాల అయ్యర్ 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారత దేశము-చైనా భూతము 9-30 ఆంగ్ల ప్రసారము 9-45 పాశ్చాత్య సంగీతం 11-05 ప్రసార సమాప్తి. జనగణమన.

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, సెప్టెంబర్ 4: అక్టోబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	33.45
ముగింపు ధర	33.52

రాష్ట్రవార్తలు

ఉరవకొండలో నూలు మిల్లు

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, సెప్టెంబర్ 4: అనంతపురం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీకి (లిమిటెడ్) అనుబంధంగా, గుత్తి తాలూకా ఉరవకొండలో సహకార నూలు మిల్లును స్థాపించవచ్చునని — ఇందుకుగాను ఏర్పాటుచేయబడిన ఉపసంఘంవారు ఏకగ్రీవంగా సిఫార్సుచేసివున్నారు. ఈ ఉపసంఘం నివేదికను తుదిసారిగా అమోదించవలసిందిగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ల బోర్డుకు సిఫార్సుచేయడానికి నవరు సొసైటీ కార్యవర్గము ఇటీవల తీర్మానించింది.

ఉపసంఘంలో శ్రీయుతులు డి. అన్నత్థప్ప, ఎం. మల్లిరెడ్డి, ఎస్. రామి రెడ్డి (ఎం. ఎల్. సి.) గార్లు వున్నారు మిల్లును మొదట 12 వేల కదుళ్లతో ప్రారంభించాలని, ఆ తరువాత కదుళ్లసంఖ్యను 25 వేలకు పెంచాలని ఆలోచన. ఈ మిల్లులో సారీనా 20, 30 నంబర్లనూలు 15 వేల బేళ్లు ఉత్పత్తి చేయవచ్చునని అంచనా, ఈ మిల్లు [illegible] 45 లక్షల ఖర్చవుతుందని [illegible] ఉరవకొండ ప్రాంతం [illegible] ప్రతి సమృద్ధిగా [illegible]

ప్రత్యామ్నాయ [illegible]

నర్సాపురం తాలూకా స్వర్ణకారుల విజ్ఞప్తి

పాలకొల్లు, సెప్టెంబర్ 2: నిరుద్యోగులైన స్వర్ణకారులకు ప్రత్యామ్నాయ వృత్తులు కల్పించవలసిందిగా ప్రభుత్వం వారిని అర్థిస్తూ నర్సాపురంతాలూకా స్వర్ణకారుల మహాసభ తీర్మానించింది.

గత సోమవారం ఇక్కడ శ్రీ అడ్డివల్లి సత్యనారాయణమూర్తి (ఎం.ఎల్.ఎ) అధ్యక్షతన జరిగిన పైసభలో శ్రీ బొండాడ వెంకట్రాజుగుప్త, ఆంధ్రప్రదేశ్ వెండిబంగారు వర్తకుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. వీరాచార్యులు ప్రభృతులు స్వర్ణకారుల దుస్థితిని వివరిస్తూ ఉపన్యసించారు. అంతకుముందు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ చోడిశెట్టి సూర్యారావు జండా ప్రతిష్ఠావనగావించారు.

ఆత్మహత్యలు, ఆకలిచావులకు గురయిన స్వర్ణకారుల కుటుంబాలకు, జైళ్లలోవున్న స్వర్ణకార సోదరులకు సానుభూతిని వెల్లడిస్తూ మహాసభ తీర్మానాలుచేసింది. (స్వ. వి.)

గ్రామీణ రేడియో గోష్ఠి నిర్వహణ

కుంచవరానికి బహుమతి

గుంటూరు, సెప్టెంబరు 3: 1961 నవంబరు నుండి 1962 నవంబరు మధ్య కాలంలో నిర్వహించబడిన గ్రామీణ రేడియో గోష్ఠి కార్యక్రమాల విషయంలో గుంటూరు జిల్లాలో ఈమధ్య బ్లాకుకు చెందిన కుంచవరము గ్రామీణ రేడియోగోష్ఠి ఉత్తమమైనదిగా ఎన్నిక చేయబడినది. అధునిక వ్యవసాయ పనిముట్ల రూపేణా రు. 500లు బహుమతి కుంచవరం గోష్ఠి నిర్వాహకులకు యివ్వబడును. గ్రామీణ రేడియో గోష్ఠులను జనసమ్మతంచేసే నిమిత్తము ప్రభుత్వము రు ఈ బహుమతి పథకాన్ని ప్రవేశపెట్టారు. (స్వ. వి.)

ఖమ్మంజిల్లా శిల్ప పారిశ్రామిక సంఘం

భద్రాచలం, సెప్టెంబర్ 1 అఖిలభారత శిల్ప పారిశ్రామికసంఘం ఖమ్మంజిల్లా విభాగం సర్వసభ్య సమావేశం గత [illegible] సభ్యుడు శ్రీ జలగం వెంక[illegible] జరిగినది. స్థానిక [illegible] భద్రాచలంలో ఒక శిల్పవిద్యా[illegible] కొత్తగూడెంలో రక్షణశాల [illegible] ఒక ఫాక్టరీని నెలకొల్పవలసిందిగా [illegible] కోరుతూ తీర్మానించడమైనది. జిల్లా [illegible] సూతన కార్యకర్తలకు క్రిందివా[illegible]కులు చారు. శ్రీయుతులు జలగం [illegible]రావు (అధ్యక్షుడు), ఎస్. వెంకటేశం (ఉపాధ్యక్షుడు), [illegible] పానుమంతరావు (కార్యదర్శి), కోటగిరి ఆనందరామయ్య (స. కా.), కె సుబ్బయ్య (కోశాధికారి), మరో 15 మంది సభ్యులు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం బస్సుస్టాండు మార్పు

పలుసంఘాలవారి నిరసన

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 2: ఇక్కడ, రైల్వేస్టేషన్‌కు చాలా దగ్గరగా ఉన్న ప్రయాణీకులకు చాలా అనుకూలంగా ఉన్న బస్సుస్టాండును ప్రస్తుతమున్న చోటు నుండి మార్చే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ నిరసనను తెలియజేస్తూనూ పురపాలక సంఘం, వ్యాపారుల సంఘం, తాలూకా కాంగ్రెసు, మండల కాంగ్రెసు, రైలు—బస్సు ప్రయాణీకుల సంఘం, మిల్లర్ల సంఘాలవారు రవాణా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి ఇటీవల టెలిగ్రామ్ లిచ్చారు.

శ్రీ నోరి నారాయణమూర్తి మృతి

నరసాపురం, ఆగస్టు 31: స్థానిక ప్రముఖ న్యాయవాది శ్రీ నోరి నారాయణమూర్తి, గురు బ్రహ్మోగంవల్ల 22 వ తేదీ రాత్రి అకస్మాత్తుగ మరణించారు. వీరి వయస్సు 61. స్థానిక అర్బను బ్యాంకు అధ్యక్షులు. స్థానిక మహిళా సంఘ వ్యవస్థాపకులు దానికి సుమారు లక్ష రూపాయల భవనాలు నిర్మించి, స్త్రీ జనాభ్యుదయానికి కృషి చేశారు. మాజీ—పురపాలక సభ్యులు కూడా. (స్వ. వి.)

శ్రీ భూపతిరాజు సుబ్బాతారాజు మృతి

పశ్చిమగోదావరి ప్రముఖ ప్రజానాయకుడు

భీమవరం, సెప్టెంబరు 5 పశ్చిమ గోదావరిజిల్లా ప్రముఖ ప్రజానాయకుడు శ్రీ భూపతిరాజు సుబ్బాతారాజు 3 వ తేదీ మధ్యాహ్నం నేంద్రగ్రామంలో అకస్మికంగా మరణించారు అయన వయస్సు 55. భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

శ్రీ సుబ్బాతారాజు చిన్నతనంలోనే సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. 1935 లో రాష్ట్రకాంగ్రెసులోను జిల్లాబోర్డులోను సభ్యులైనారు. క్విట్ ఇండియా ఉద్యమంలో భీమవరంలో నాయకత్వం వహించి జైలుకు వెళ్లారు. 1952 లో మద్రాసు శాసన సభ్యులు. ఆంధ్రరాష్ట్రం సిద్ధించినందున ఆ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కాంగ్రెసు నుంచి వైదొలగి పి. ఎస్. పి. లో చేరారు. 1953 లో తిరిగి శాసనసభకు ఎన్నికైనారు. జిల్లా రైతుసంఘం అధ్యక్షులుగా రైతు రంగంలో ముందడుగు వేశారు.

శ్రీ సుబ్బరాతరాజు మరణవార్త వినగానే ఇక్కడ సంతాపసూచకంగా హర్తాల్ జరిగింది.

పొద్దుటూరులో గ్రామ లక్ష్మీ రక్షణ శిబిరము

పొద్దుటూరు, సెప్టెంబర్ 4 పొద్దుటూరు బ్లాకువారు నిర్వహిస్తున్న 'గ్రామలక్ష్మీరక్షణ శిబిరము'నకు శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి మొన్న ప్రారంభోత్సవంచేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ఠముచేయుటకు ఇలాంటి రక్షణ శిబిరం చాలా అవసరమనీ, ఈ శిబిరములో శిక్షణపొందే యువతులుకూడా గ్రామరాజ్యమును పటిష్ఠం చేయగల్గిన పట్టుదల, కార్యదీక్షలో పని చేయాలనీ, పాలుకు వీరి కృషికి దోహదం చేయాలని శ్రీ గడియారం శేషశాస్త్రి అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు బ్లాకు అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ వేదాద్రయ్య (బ్లాకు ఎస్. సి. ఓ.) మాట్లాడుతూ, కడపజిల్లాలో నిర్వహించబడనున్న 5 రక్షణ శిబిరాలలో పొద్దుటూరు శిబిరము ఒకటని, ఇందులో 10 మంది వనితలకు సెప్టెంబర్ 2 వ తేదీ నుండి 15 రోజులు వివిధరంగములందు, గ్రామోన్నతమునకు అవసరమయిన అంశములందు శిక్షణ యివ్వబడునని తెల్పారు. (స్వ. వి.)

సిద్ధిపేటలో క్షేత్రయ్య త్రిశతి జయంతి

సిద్ధిపేట, సెప్టెంబరు 1: స్థానిక సాహితీ వికాస మండలి పక్షమున గత ఆదివారం ఇక్కడ న్యూహైస్కూలు భవనములో మధుర వాగ్గేయకారుడు క్షేత్రయ్య త్రిశతి జయంత్యుత్సవములు జరుపబడినవి. 'ఈ సందర్భంగా జరిగిన సాహిత్య, సంగీత సమ్మేళన సమావేశానికి శ్రీ వేమగంటి నరసింహాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీ ఉమాపతి పద్మనాభశర్మచే వరస్వతీ ప్రార్థనానంతరము, శ్రీ వేమగంటి నరసింహాచార్యులు సభను ప్రారంభిస్తూ, క్షేత్రయ్య పదాలు సంగీత సాహిత్య, నాట్యాలతోనే సంగమ మన్నారు. శ్రీ డింగరి నరసింహాచార్యులు మాట్లాడుతూ క్షేత్రయ్య పదాలు ఆంధ్ర సాహితీ సరస్వతికి అమూల్యాలంకరములని, మధుర భక్తి పూరితములని అన్నారు. క్షేత్రయ్య జయదేవుని వంటి అష్టపదులు వంటి పదములను రచించి తాను తరించుటయేగాక భక్తి జనులు తరించు మార్గము చూపినారని శ్రీ ఎస్. విశ్వనాథం అన్నారు. సభాధ్యక్షుడు మల్లి పలుకు పలుకుతూ, శాస్త్రీయ సంగీతము యొక్క మనుగడ క్షేత్రయ్య పదములలోనే ఉన్నదన్నారు. క్షేత్రయ్య పదాల ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు. పిమ్మట సంగీత కార్యక్రమం జరిగింది. సాహితీ మండలి కార్యదర్శి శ్రీ వెంకట రామయ్య కృతజ్ఞతాభి వందనములతో సభ ముగిసింది.

కృష్ణాజిల్లా గ్రామీణ వైద్యుల విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 2: కృష్ణాజిల్లా గ్రామీణ వైద్యుల (రూరల్ మెడికల్ (క్విషనర్స్)సంఘం కార్యవర్గం శ్రీ ఎన్. జనార్దన శర్మ అధ్యక్షతన ఇటీవల ఇక్కడ సమావేశమై 1—11—61 నుండి సవరించబడిన వేతనములను వెంటనే అమలు జరుపాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది. పులు ఆపన్నులికి మందులకు గాను సంవత్సరానికి ఇచ్చే రు. 800లను రు2000లకు పెంచాలనీ, కంటింజెంట్ ఛార్జింగ్ క్రింద నెం ఒకటికి రు 15 ల చొప్పున మంజూరు చేయాలనీ, మూడు సంవత్సరముల సర్వీసుకల 'బి' క్లాసు ఆర్. ఎం. పి.లను పర్మనెంట్ చేసి రెగ్యులర్ డిస్పెన్సరీలలో ఏర్పడే ఖాళీలకు వారికి నియమించాలనీ, విజయవాడ, గుంటూరు ఆయుర్వేద కళాశాలల్లో పట్టభద్రులైన వారికి 'ఏ' క్లాసు స్థాయిని స్థాపించాలనీ, గ్రామీణ వైద్యులకు కూడా ప్రావిడెంట్ ఫండు పథకమును అమలు జరుపాలని కోరుతూ తీర్మానములు చేయబడినవి. ప్రభుత్వము వద్దకు రాలు దారము పంపుటకు కూడా తీర్మానించడమైనది.

గ్రామసహాయక శిక్షణశిబిరం

బోధనంపాడు, సెప్టెంబరు 2: ఇటీవల ఇక్కడ గ్రామ సహాయక శిక్షణ శిబిరము మూడు రోజులు నిర్వహించ బడినది. 50 మంది గ్రామ సహాయకులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులలోను, పశుపోషణలోను శిక్షణ ఇవ్వబడినదనది. జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ సయ్యద్ షా అలీఖాన్ శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు బోధనంపాడు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ వేమా నరసయ్య అధ్యక్షత వహించారు. బి. డి. వో. శ్రీ ఎస్. నరసింహారావు శిక్షణా నంతరం గ్రామ సహాయకులు చేయవలసిన కార్యక్రమాలను సూచించారు. బ్లాక్ ఉద్యోగులు వారి కార్యక్రమాలను వివరీకరించారు. బహుమతి ప్రధానానంతరము జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 5: శ్రీ కొత్వాలు సీతయ్యగారి, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

సరంగల్ సూపరీఫైన్

1. సుబ్బరిబియ్యం	64/80
2. దొడ్డు బియ్యం	50/54
3. అక్కుర్తుబియ్యం	54/62
4. సంబరు 19 బియ్యం	54/60
5. గొల్లబియ్యం	
6. నెం. 24 బియ్యం	
7. ఎం. కె. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
11. పల్లి బొగ్గులు	39/44
12. దాసి బొగ్గులు	28/37
13. పప్పు బొగ్గులు	32/34
14. పసుపు	140/146
15. కందులు	59/66
16. ఎర్ర కందులు	52/62.00
17. పెసలు	34,50/40.50
18. మినుములు	58/65
20. శనగలు	44/45.50
21. ఉలవలు	29.50/30
22. బెల్లము	115/122
23. మిర్చి	240/270
24. చింతపండు	35/37
25. తత్తిగడ్డ	26/30,50
26. గోధుమలు	62/65
28. కుక్క గోధుమలు	52/53
29. కుసుమలు	46/50
30. నువ్వులు	85/100
31. ఇతాలి పలుకు చిన్నవి	85/90
32. ఇతాలి పప్పు పెద్దది	108/116
33. అముదాలు	56/58
34. పత్తి గింజలు	35/36
35. నూనె	20.50/20.75
36. పెద్ద కందిపప్పు	88/90
37. చిన్న కందిపప్పు	80/83
38. పెసరపప్పు	86/89
39. శనగ పప్పు	58/59
40. సీస శనగ పప్పు	54/58
41. మినపప్పు	74/75
42. లంక పప్పు	48/49
43. ధనియాలు	55/65

వెండిమార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 5: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 232-00
2. వెండి 10 గ్రాములు రు. 2-35

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 5:

వెండి కిలోగ్రాము	రు. 235.00
వెండి (చిల్లరధర) (10 గ్రాములు)	రు.2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి	రు 190.00

వేరుశెనగ పిండి

(72 కిలోగ్రాముల బస్తా)	రు. 32.00

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 143

వేరుశెనగ కాయలు

(మేలురకం పంట 80 కిలోగ్రాం) బోల్డు	82-00
సుపీరియర్	84-00
శీతకాలపు పంట	80-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం) క్విలన్ యం. యస్.	రు. 52-50
ఆలోన్	రు. 51.50
రాజా	రు. 51.50

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజ్‌ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOFOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

నేటి నుండి

సెలెక్ట్ (మద్రాసు) లో

రోజూ 2-45; 6-15; 9-45 గం.కు

కుటుంబమునకంతా వినోదము కలిగించే

బిహార్ ఫిలిమ్స్ వారి

'షాదీ'

(SHAADI)

* సైరా బాను * బల్‌రాజ్ సహాని * ధర్మేంద్ర * ఓంప్రకాశ్ నటించినది

సంగీతము: చిత్రగుప్త

డైరెక్షన్: శ్యామ్‌సన్-పంజా

ఆదివారం ఉ॥ 10 గంటలకు 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం' (తెలుగు చిత్రము)

శ్రీవారంగం

లాయిన్స్‌కు భారత హాకీజట్టు పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: లాయిన్స్ (ఫ్రాన్సు)లో జరిగే అంతర్జాతీయ హాకీ టోర్నమెంటులోపాల్గొనేందుకుగాను భారత హాకీజట్టు నేడిక్కడనుంచిబయలు దేరి వెళ్ళింది.

* వర్గ ప్రకటనలు *

కావలెను

"ఒక రెండవ గ్రేడు సబ్రిజిస్ట్రారు పండితుడు కావలెను. దరఖాస్తులు 10 వ తేదీనాటికిగాని అందకుముందుగాని ఎస్. టి. ఎ. ఎస్. హెచ్. హెడ్‌క్వార్టర్సు, పెంటపాడు కరస్పాండెంటు వారికి వెంటనే చేరవలెను. ఒక కాపీ పశ్చిమగోదావరిజిల్లా విద్యాశాఖాధికారికి పంపవలెను."

టి. సుబ్రహ్మణ్యం, హెడ్‌మాస్టర్.

కవి సామ్రాట్ తైపోటి కావ్యం

మినుపైస్కూల్కాలేజ్లో ఫిల్మ్‌లిటియిఇంగ్లీషులో నిల్చేకవుల్నప్పేడు చూడురిప్పై (వంగిన మముల రామచంద్రరావు, బ్రాడి 1/15 గుంటూరు)

తెల్లని మచ్చలు

చింతపడనక్కరలేదు. మా ప్రత్యేక ఆయుర్వేద మందులు ఎ(ఆ, తెల్లమరియు ఏయితరమచ్చలైనాకొద్దిరోజుల్లోనన్నప్పర్చును. వేలాదిమంది దీనిని నొప్పగ పొగడుచున్నారు. సీసాధర రు. 10.

SHRI GIRJA PHARMACY 193 P. O. Katrisarai (Gaza)

మోటారు అమ్మకమునకు

1951 మోడల్, ఫో

అతి సమర్థుడైన నాయకుడు అల్లూరి

కాంగ్రెస్‌వాదులకు ఆదర్శప్రాయుడని

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బక్షాయ్యజోహార్లు

హైదరాబాద్, సెప్టెంబరు 4: "శ్రీ అల్లూరి చేబట్టిన ప్రతి కార్యక్రమమును పట్టుదలతో నిర్వహించి కాంగ్రెసు సంస్థపురోగతికి శాయశక్తుల కృషిచేసి వారిపట్ల నిజమైన భక్తిశ్రద్ధలను ప్రదర్శించవలసినదిగా కాంగ్రెసువాదులందరినీ కోరుచున్నాను. ఆ విధముగా వారి ఆత్మ శాశ్వతశాంతి పొందగలదని విశ్వసిస్తున్నాను" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు మృతిపట్ల తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "రాజకీయాలలో ఎంతోకాలముగా నాకు సహచరుడు, ప్రియమిత్రుడునైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆకస్మిక మరణవార్తను విని చాలా విచారించుచున్నాను. 1930 వ సంవత్సరములో పనిచేసే రోజుల్లో ప్రధముగా ఆయనతో నాకు పరిచయము కలిగింది. ఇవాడు ఏర్పడిన ఆదివియోగం ఆయనను నాకు ఎంతో సన్నిహితుని చేసినది. భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో ఎన్నో త్యాగాలుచేసి, ఎంతోకాలము జైలు జీవితము గడ పి సహనశీలి ఆయన. ఆ రోజులలో తన జీవితమంతా కారాగారవాసమునకు అంకితమిత్రి సౌఖ్యాలను, ఆరోగ్యాన్ని తృణప్రాయంగా మానివి త్యాగశీలి. తాము నమ్మిన సిద్ధాంతాల కోసము బంధువులను, మిత్రులను తుదకు తన కర్తవ్యము వదులుకోవడానికి కూడా వెను తీయని ధైర్యశాలి ఆయన. రాజకీయ విషయాదృష్టి వాటిని అమలు చేయడములో దృఢమైన పట్టుదల ఆయనకు ఉన్నబలాలో అద్వితీయం. జీవితమంతా సంఘర్షణలో గడపిన మన్నవారు. పోరాటంలో ఆయన ఏనాడు జయించ లేకపోయినది ఒక మృత్యువుమాత్రమే. ఆంధ్ర దేశము ఒక మణిపూసను పోగొట్టుకున్నది.

శ్రీ అల్లూరి ప్రతి పుట్టుకలోను పాల్గొన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా కొంతకాలం, కార్యదర్శిగా కొంతకాలం పనిచేసి ఆంధ్ర కాంగ్రెసును పటిష్టముగా నిర్వహించిన ప్రతిభాశాలి. ఆయన. ఆయన సేవకులకు ఆంధ్రదేశమూ, ముఖ్యంగా ఆంధ్ర కాంగ్రెసు ఆయనకెంతో ఋణపడివున్నది. కొంతకాలం అఖిలభారతకాంగ్రెసు ప్రధానకార్యదర్శిగా పనిచేసి దేశరాజకీయాలలో ప్రముఖస్థానము వహించుటేగాక ఎన్నో సమస్యలను పరిష్కరించవలిసిన ధీశాలి. తనవాదన బలంతో ముఖ్యంగా పుత్రేజ పూరితమైన వాగ్ధాటితో ప్రత్యర్థుల హృదయాలను పైతము తూరగొనవలిసిన మహాకవి. అట్టి మహాపురుషుడు ఇప్పుడు మనలనుండి వేరుచేయబడుటం నిధివైపరీత్యము. ఆంధ్రదేశము తన పోకవంటివ్యక్తి నడవటలో పందేహములేదు. ముఖ్యంగా కాంగ్రెసు వన్నను పునరుజ్జీవితము చేయుటకు ప్రయత్నము జరుగుతున్న ప్రస్తుత సమయంలో ఆంధ్రకాంగ్రెసు ఒక మహావ్యక్తిని, సమర్థుడైన నాయకుని కోల్పోయింది. వారి ఆత్మకు శాంతికలుగుగాక యని భగవంతుని ప్రార్థించుచున్నాను. మాటల ద్వారా పీదార్పులకు సాధ్యపడని వారి కుటుంబానికి హృదయపూర్వక సమభూతిని తెలియజేస్తున్నాను,

పార్లమెంటుసభ్యుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: పార్లమెంటులోని ఆంధ్రసభ్యులు నేడు పరమాత్మకు ఒక నిముకముగా విన్న స్వర్గస్తులైన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజకు శ్రద్ధాంజలి సమర్పించారు.

పక్షలో కేంద్ర సమాచారశాఖ మాజీ మంత్రి డాక్టరు గోపాలరెడ్డి, పి. వెంకటసుబ్బయ్య, కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్. యం. పోష్, శ్రీ బుర్గుల రామకృష్ణారావు పున్నారు. అందరు శ్రీ అల్లూరి సేవను ప్రస్తుతించారు.

"అల్లూరి సిపాసముగల వ్యక్తి. ఆయన మృతివలన దేశమూ, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ఒక గొప్పవ్యక్తిని కోల్పోయింది" అని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. కీర్తిశేషుని సాహిత్య సేవను స్మరిస్తూ జైలులోవుండగా ఆయన (అల్లూరి) రాహుల్‌సాంకృత్యాయన్ 'వాల్గా సే గంగా తక్' అనే గ్రంథాన్ని తెలుగులోకి తర్జుమా చేశారని చెప్పారు.

శ్రీ రాజ మృతికి గాఢ సంతాపము తెలుపుతూ ఒక తీర్మానము చేశారు.

విజయవాడ పట్టణ కాంగ్రెస్ సంతాపం

విజయవాడ, సెప్టెంబరు 4: మద్రాసీయ్య దేశభక్తుడు, విప్లవవాది. అభ్యుదయగామి, అఖిలభారత కాంగ్రెస్ సంఘ మాజీ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ పబ్లిక్‌వర్క్స్‌శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు లక్ష్మిక మరణానికి గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు సద్గతి శాంతిని ప్రసాదించవలసినదని భగవంతుని ప్రార్థిస్తూ విజయవాడ పట్టణకాంగ్రెస్ సంఘం నిన్నసాయంకాలం జరిపిన సంతాప సభలో తీర్మానించింది. సమావేశానికి కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మద్దిపల్లి చిట్టి అధ్యక్షత వహించారు. తీర్మాన అనంతరం సభికులు రెండునిమిషాలపాటు మౌనంగానిలబడి, తమ సంతాపాన్ని తెలియజేశారు.

ఈ సమావేశం అంధ్రరత్న భవనంలో జరిగింది. శ్రీ చిట్టి శ్రీ సత్యనారాయణరాజు మరణవార్త విని, కొంతసేపు నిశ్చేష్టతతో ఏమీ మాట్లాడలేకపోయారు. ఆయన మాట్లాడుతూ, శ్రీ అల్లూరి దేశసేవను వివరించారు.

శ్రీ అల్లూరితో తమకు కారాగారవాసం నుండీ గల మైత్రిని వివరిస్తూ, "ఆయన ఉత్తమ దేశభక్తుడు సామాన్య కార్యకర్తగా చేసిన నిరంతర కృషివల్లనే ఆయన అఖిలభారత ఖ్యాతినార్జించారు. నేడు ఆయన మరణం వల్ల ముఖ్యంగా మన రాష్ట్రానికి తీరనిలోటు ఏర్పడింది. ఆయనతో మైత్రి రాజకీయ విభేదాలు అడ్డంకావు ఇటీవల ఆయనకు జబ్బు చేసిన వారు, కొంతస్వస్థం చిక్కాక, ఆయుర్వేద వైద్యంగాని, ప్రకృతివైద్యంగాని పొందాలని అనుకున్నారు" అని శ్రీ చిట్టి తెలిపారు.

శివపుప్ప కోటేశ్వరరావు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా శ్రీ అల్లూరిలో గల రాజకీయవిశిష్టతను ఆదర్శంగా పెట్టుకోవాలనీ, ఆయన శక్తిని సహకారాన్ని వెంటనే ప్రభుత్వం అమలుపరచవలసి ఉన్నదనీ అన్నారు.

శ్రీ సుంకర కనకారావు మాట్లాడుతూ అల్లూరి! జోహారులర్పించారు.

పట్టణకాంగ్రెస్ సభ నకార్యదర్శి శ్రీ మున్నుసేని వెంకట్రామయ్య ఈ సభను శ్రీ అల్లూరి మరణవార్త విన్నవెంటనే ఏర్పాటుచేశారు.

శ్రీ అల్లూరి అస్తమయవార్త తెలిసినంతనే పట్టణంలోని పట్టణకాంగ్రెస్, మండల కాంగ్రెస్ కార్యాలయాలపై త్రివర్ణపతాకాలను సగానికి దించివేశారు.

కాకాని సంతాపం

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఉత్తమ దేశభక్తుడనీ, ఆయన అవసరం ముఖ్యంగా రాష్ట్రానికి ఎంతో ఉన్న దినాలలో అస్తమించడం ఆంధ్రప్రదేశ్ దురదృష్టమనీ శాసనసభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం అన్నారు. శ్రీ అల్లూరి గుణగణాలకు ప్రస్తుతిస్తూ "మిత్రులకు ప్రాణం ఇచ్చేవాడాయన. ఇలాంటి వ్యక్తిని గోల్పోవడం దేశానికి తీరని నష్టం. ప్రజా స్వామ్యంలోను సోషలిస్టు సమాజ నిర్మాణంలోను ప్రగాఢవిశ్వాసం కలిగి, నిరంతరం తన ఆశయసిద్ధికే ఆయన కృషి చేశారు" అన్నారు.

గౌతులచ్చన్న ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 4: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతులచ్చన్న నేడు ఒక ప్రకటనలో శ్రీ అల్లూరి సత్యనారాయణమృతివలన దేశమూ, ప్రధానముగా ఆంధ్రులు 'ఒక వీరుని, నాయకునికోల్పోయిందన్నారు.

ద. భా. హిందీప్రచార సభ తీర్మానం

దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) ఉపాధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజగారి మరణవార్త తెలియగానే సభ కార్యదర్శి సిబ్బంది. సభ కార్యాలయంలో సమావేశమై సంతాప తీర్మానము చేశారు. శ్రీ రాజ సేవను తీర్మానముద్వారా ఉగ్గడించారు.

"దేశానికి తీరనిలోటు"

గుడివాడ, సెప్టెంబర్ 5: శ్రీ అల్లూరి సత్యనారాయణరాజ మరణించారన్న వార్త వినగానే పార్లమెంటు సభ్యుడు, కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఆంకినీడు సంతాపం వ్యక్తం చేయడయ్యారు. ఆయన క్రింది ప్రకటన చేశారు: "శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, భూపతి రాజు సుబ్బరాజు తాతగార్ల మరణవార్త విని నిశ్చేష్టుడనైతిని. వీరిరువురు స్వాతంత్ర్యోద్యమ కాలంలో గణనీయమైన సేవచేశారు. పదిట్జీ దేశములో మార్పులేవాలని పతమతి మవుతున్న రోజులలో వీరిద్దరి మరణము దేశానికి తీరని లోటు. వీరి ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చుగాక."

నర్సాపురంలో హర్తాళ్

నర్సాపురం, సెప్టెంబర్ 4: ప్రముఖ కాంగ్రెసు నాయకులలో ఒకరైన శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు మృతికి సంతాపసూచకంగా నేడునర్సాపురంమార్కెట్‌వారు సంపూర్ణమైన హర్తాళ్ జరిపారు. స్థానిక కళాశాల, టేలర్ హైస్కూలు, పట్టణంలోని పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాలలు మూసివేయబడినవి. సంతాప తీర్మానం చేశారుమనుయనిది. ఛైర్మన్ శ్రీ కె. రామకృష్ణమూర్తి అధ్యక్షతన జర్నాపురం తాలూకా కాంగ్రెసు సంఘంవారు సమావేశమై శ్రీ అల్లూరి కుటుంబానికి తమ సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు,

(స్వ. వి.)



అఖిలభారత మ్యూజియం నిపుణుల సమావేశాన్ని మద్రాసులోని గవర్నమెంటు మ్యూజియంలో ప్రారంభమైంది. కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ జాయింటుకార్యదర్శి శ్రీ ఎస్. హెచ్. చిష్టీ దీనికి ప్రారంభోత్సవంచేశారు. ఢిల్లీలోని జాతీయ మ్యూజియం డైరెక్టరు శ్రీమతి గ్రేస్‌మోరో అధ్యక్షత వహించారు.

పదవీ విరమణ తర్వాత గ్రామాల్లో పాదయాత్ర

—శ్రీ కామరాజ్ సంకల్పం

మద్రాసు, సెప్టెంబరు 5: అక్టోబరు 2 వ తేదీన ముఖ్యమంత్రి పదవిని విడిచిపెట్టగానే శ్రీ కామరాజ్ మద్రాసు రాష్ట్రంలోని రెండుజిల్లాలలో, పాదయాత్రను చేయాలని సంకల్పిస్తున్నట్లు తెలియవస్తున్నది.

శ్రీ కామరాజ్ కాలినడకను వీలైనన్ని గ్రామాలకు వెళ్ళాలని సంకల్పిస్తున్నట్లు తెలుస్తున్నది. వేరుబాటు శక్తులు, అభివృద్ధి నిరోధకశక్తులను తీవ్రంగా నిరోధించవలసిన జాతీయ అవసరాన్ని ప్రజలకు గాఢంగా నాటుకునేటట్టు చెప్పటమే ఈ పాదయాత్ర సాగించటంలో వారి ఉద్దేశమని తెలియవస్తున్నది.

ఈ పాదయాత్రలో యువజన కాంగ్రెసు నాయకులు కొందరు శ్రీ కామరాజ్‌ను అనుసరించవచ్చును.

ఒరిస్సా కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా శ్రీ మిశ్రా ఎన్నికవుతారని శ్రీ పట్నాయక్ వెల్లడి

(స్వకీయవిలేఖరి)

భువనేశ్వర్, సెప్టెంబర్ 5; ఒరిస్సా కాంగ్రెసుపార్టీనాయకుడుగా తమ స్థానే ఉపముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిశ్రా ఎన్నుకోబడుతారని, ఈ ఎన్నికకు పోటీ వుండకపోవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నిన్న చెప్పారు.

శ్రీ పట్నాయక్ నిన్ననే ఢిల్లీ నుండి తిరిగి వచ్చారు. పార్టీనాయకుని ఎన్నిక సమావేశానికి పరిశీలకుడుగా శ్రీ షాఫీజ్ మొహమ్మద్ ఇబ్రహీం హాజరవుతారని శ్రీ పట్నాయక్ తెల్పారు. పార్టీనాయకుని ఎన్నిక సమావేశం ఏ రోజున జరిగేది తెలియలేదు.

ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ కార్యాలయం గోడపైనున్న 'పేరుపలకను ఎవరో తొలగించి ఎత్తుకపోయారు. ముఖ్యమంత్రి కార్యాలయం కిటికీ గాజులనుసు మొన్నరాత్రి ఎవరో పగులగొట్టారు. కార్యాలయంలోనికొన్ని కాగితాలనుకూడా దొంగిలించుక పోయినట్లు భువనేశ్వర్‌పోలీసులు చెప్పినదానినిబట్టి తెలుస్తున్నది. శ్రీ పట్నాయక్ ఒక వేలో ముఖ్యమంత్రి పదవినుండి చిరస్థిరచమన్నారు.

జయరామిరెడ్డి ఎన్నిక

కాళహస్తి, సెప్టెంబర్ 4: కాళహస్తి పంచాయతీ సమితికి చెందిన పాలచ్చూరు పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ యూకిరి జయరామ రెడ్డి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైనారు.(స్వవి)

రెంప్‌వారి దివ్య ఔషధములు

రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్

చర్మ వ్యాధులకు...

...తామర మరియు ఇతర శల, శారీరిక చర్మరోగముల వలన వచ్చు దురదను శీఘ్రముగా వుపశమింప జేయును.

ఎల్విన్ పేన్ బామ్

తక్షణ ఉపశాంతి...

...కండరముల నొప్పులు, వాతనొప్పులు, బగిసిన మెడ, వెన్నను పోగొట్టును. తలనొప్పిని నివారించును. గొంతులోని నస, జలుబు, కైత్యము, తరి జ్వరమునకు దివ్య ఔషధము.

నుండునువాయండి—గుణమునుచూడండి!

కెంప్ అండ్ కంపెనీ లి., బొంబాయి-28.

Gram. KC 3142 TEL.

పెకింగ్‌తో పొత్తు అమెరికాతో మైత్రిలక్ష్యానికి విరుద్ధం

అయూబ్‌కు బాల్ హెచ్చరిక: భుట్టోతో సంభాషణ: ఢాకా పరిణామం ప్రస్తావన

న్యూయార్క్, సెప్టెంబర్ 4

కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్‌లమధ్య ఎట్టి నన్నిహిత సంబంధమైనా పాకిస్తాన్, అమెరికాల స్నేహసఖ్యతలకు ఒప్పందాలకు దోషకారి కాగలదని అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ జార్జిబాల్ పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్‌ను హెచ్చరించినట్లు కరాచీనుంచి అందిన వార్తను "న్యూయార్క్ టైమ్స్" ప్రకటించింది.

అగ్నేయ ఆసియా రక్షణవ్యవస్థేమి అమెరికా పాకిస్తాన్ పరస్పర భద్రత ఒప్పందమేమి కమ్యూనిస్టు దురాక్రమణనుంచి రక్షణకు ఉద్దేశించబడిందని. అటువంటప్పుడు కమ్యూనిస్టు చైనానుపాకిస్తాన్ అధికంగా నమ్ముకొనివుండడం ఆ ఒప్పందాల లక్ష్యాలను అతిక్రమించడమే అవుతుందని శ్రీ బాల్ శ్రీ ఆయూబ్ ఖాన్‌కు స్పష్టంగా చెప్పినట్లు అతివిశ్వసనీయమైన అమెరికన్‌వర్గాలద్వారా తెలియవచ్చిందని ఈ పత్రిక తెలియజేసింది.

మొత్తానికి ఉభయగోష్ఠి స్నేహపూర్వకంగానే జరిగింది. కాని దాపరికం లేకుండా మాట్లాడు కొన్నారన్నది.

బాల్ సంభాషణల వివరం

రావల్పిండి, సెప్టెంబర్ 4: అమెరికా, పాకిస్తాన్ సంబంధాలు గురించి నేటి మధ్యాహ్నం రెండుగంటలసేపు అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జార్జిబాల్ పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌తో చర్చించారు. సాయంకాలం ముప్పావు గంటసేపు బాల్‌తో చర్చించారు నేడు కూడా కలుసుకొని సాయంకాలం వాషింగ్టన్‌కు విమానంలో తిరిగి వెడతారు.

నేడు ఉదయం శ్రీ బాల్‌పాక్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫికర్ ఆలీ భుట్టో దాదాపు రెండుగంటలసేపు సంభాషించారు. పాకిస్తాన్ అమెరికా సంబంధాలు గురించి ఉభయదేశాలకు సంబంధించిన విషయాలు గురించి సమగ్ర చర్చలు జరిపినట్లు అధికార ప్రకటన వెలువడింది. విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఆజాజ్ అహమ్మద్ పదాతిదళాధిపతి జనరల్ మహమ్మద్ మూసా. వైమానిక దళాధిపతి ఎయిర్‌వైస్ మార్షల్ అస్గర్‌ఖాన్ కూడా ఈ సంభాషణలలో పాల్గొన్నారు.

అటుపిమ్మట శ్రీబాల్ సాయుధ దళాధినేతలతో కలసి సైనిక ప్రధాని కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ తిరిగి సంభాషణలు జరిగినవి. ఈ మండలానికి సంబంధించిన అమెరికా నిధానాలపై సంభాషించారు. దాదాపు రెండు గంటలసేపు జరిగిన ఈ సంభాషణలలో రక్షణశాఖ కార్యదర్శి శ్రీ నజార్ అహమ్మద్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఆజాజ్ అహమ్మద్ కూడా పాల్గొన్నారు.

ఈరాత్రి పాక్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ పాయూబ్ శ్రీబాల్ గౌరవార్థం విందు చేశారు.

ఢాకా విమానాశ్రయ విస్తరణకు అమెరికా ఆర్థిక సహాయాన్ని నిరిపివేసి నందువల్ల, అమెరికా షరతుల దృష్ట్యా యీరాత్రరిస్థితిని తాము పునః సరిశీలించవలసి వుంటుందని శ్రీ సౌయెబ్ అన్నారు.

విదేశాంగ్రాంటుల విషయంలో పాకిస్తాన్ అనుసరించదగు సూత్రాలపై బాల్ సోయెబ్‌ను చర్చించినారట.

స్వర్ణకారుల పునరావాసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు స్వర్ణకారుల పునరావాసానికాగను తొమ్మిదిరాష్ట్రాలకు మొత్తం రు 174.96 లక్షల ఋణాలను యిచ్చినదని నేడు రాజ్యసభలో ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి శ్రీ దేవకీనందన్ నారాయణ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పిదేశారు.అట్టి కన్నా ఎక్కువఋణం యిచ్చినది గుజరాత్‌కని వారు తెల్పారు, గుజరాత్‌కు యిచ్చిన ఋణం రు 70 లక్షలు. తర్వాత ఆంధ్రప్రదేశ్, యు. పి. లకు తలా రు 20 లక్షలు మధ్యప్రదేశ్, మైసూరుకు తలా రు 15 లక్షలు, కేరళ, పంజాబ్‌లకు తలా రు 20 లక్షలు, ఆస్సాంకు రు 7.50 లక్షలు మద్రాసును రు 7.46 లక్షలు యిచ్చినట్టు వారు తెల్పారు. ఇంతవరకు ఏ రాష్ట్రానికి గ్రాంటివ్వలేదని వారుచెప్పారు.

ఆ లాబాడుజిల్లాలో కొన్ని చోట్ల శిస్తువసూళ్లు నిల్పుదల

వర్షాలవల్ల, పెన్‌గంగ పొంగువల్ల పంటలకు గ్రామాలకు దెబ్బ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 5: ఆదిలాబాదుజిల్లాలో జడివానలవల్ల దెబ్బ తిన్న ప్రాంతాలలో శిస్తువసూలును నిల్పుచేస్తూ జిల్లా కలెక్టరు శ్రీ నర్సింగరాజ్ ఉత్తర్వులు జారీచేశారు.

ఈ ఉత్తర్వులు జారీ చేసేముందు అధిక వర్షాలవల్ల జిల్లాలో ఆయా ప్రాంతాలలో పంటలకు, ఇండ్లకు వాటిల్లిన నష్టాలను గురించి, ఇప్పుడు ఏతద్బాధితవారణార్థం అనుసరించవలసిన సహాయ కార్య కమాలను గురించి కలెక్టరు, శాసనసభ్యులైన శ్రీ విఠల్ రావుతోను, పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ సుదర్శనరెడ్డి తోను, శ్రీ దేవరావు తోను చర్చించారు.

శ్రీ విఠల్ రావు రిన్యూ డివిజనల్ ఆఫీసర్, తాసీల్‌దార్లు వెంటరాగా వర్షబాధిత ప్రాంతాలను చూచివచ్చారు. ప్రస్తుతం బాధితులకు చేతనైన సహాయం చేయడంలో వారు నిమగ్నులై వున్నారు.

ఆగస్టు 16 మొదలు 20 దాకా, ఆదిలాబాదు తాలూకాలో జడివానలుకురిసాయి, అందువల్ల రైలుకట్టలు పాడైపోయినాయి పెన్‌గంగ పొంగి తాలూకాలో చాలాభాగాని ముంచివేసింది. రోడ్లుగూడా పాడైనాయి.

సమితి కార్యాలయం, న్యూయార్కు, సెప్టెంబరు 3: తన వలసలను గురించి లిస్బన్‌నో సమితి ఉన్నతాధికారితో ముఖాముఖి సంప్రతింపులు జరపటానికి పోర్చుగల్ నిర్ణయించుకోవటంవల్ల ప్రభుత్వధానం మారినట్లులేదని నేడు విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

మహారాష్ట్రలో కామరాజ్ పథకం

కొందరు మంత్రులు తప్పుకునే సూచన

బొంబాయి, సెప్టెం 4. కామరాజ్ పథకం ప్రకారం మహారాష్ట్ర మంత్రివర్గంలో కొన్నిమార్పులు జరుగనున్నవని ముఖ్యమంత్రి ఎం. ఎస్. కన్నంవార్ నేడు శాసనసభ కాంగ్రెస్‌పక్షం సమావేశంలో అన్నారు.కొంతమందిమంత్రులూ, ఉపమంత్రులూ పార్టీ పనిచేసేందుకు వెళ్లటంద్వారా ఖాళీ అయే స్థానాలను భర్తీ చేయటం ఉండకపోవచ్చునని శ్రీ కన్నంవార్ సూచించారు.

ఈ సమావేశానికి మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయక్‌రావు పాటిల్, బొంబాయి ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బి.వి. భీమ్జీ హాజరైనారు. ఈ రెండుసంస్థల మధ్య విధానానికి సంబంధించిన విభేదాలేమీ లేవని, కాంగ్రెస్ సంస్థను బలపరిచేందుకు రెండూ కలసిమెలిసి పనిచేయాలన్నారు శ్రీ భీమ్జీ అన్నారు.

'విద్యాప్రమాణాలు తగ్గడం దురదృష్టం' ప్రధాని వివరణ

ఉపాధ్యాయ దినోత్సవం: సంక్షేమ సంస్థ ఏర్పాటుపట్ల హర్షం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 5: నేటిరోజులలో వివేకం, విద్యాప్రమాణాలు తగ్గిపోయాయని డబ్బుకు విలువ హెచ్చిందని ఇది దురదృష్టకరమైన పరిస్థితి అని ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. భారత దేశం లేరిగి విద్యా విలువలను మన్నించటం నేర్చుకోవాలని ప్రధాని కోరారు.

సెప్టెంబరు 5 వ తేదీన అఖిలభారత ఉపాధ్యాయుల దినోత్సవం జరుగనున్నది. ఆ సందర్భంలో ప్రధాని ఒక సందేశం పంపారు.

ప్రధాని తమ సందేశంలో యిలా అన్నారు:—

ఉపాధ్యాయుల సంక్షేమానికి జాతీయ సంస్థ ఏర్పాటును నేను హర్షిస్తున్నాను. ఇది మంచి ఉద్దేశం. కాని ఈ సంస్థవల్ల వచ్చే ఆర్థికలాభాలకన్నా సమాజం ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడటం ఎక్కువ అవసరమైన విషయం. ఉపాధ్యాయునికి సంఘంలో మొట్టమొదటి సానం ఉన్నది.

ఈ సంస్థ ఉపాధ్యాయులకు సాయపడటం మాత్రమేకాదు వారికి జీవితంలో ఉన్నత హోదాను తెచ్చిపెడుతుంది. డబ్బునుబట్టి హోదాను లెక్కగట్టరాదు. ఈ పథకం సమాజం ఉపాధ్యాయుని ప్రముఖస్థానాన్ని గుర్తించి వారికి ఒక హోదానిచ్చి సహాయపడటానికి తోడ్పడుతుంది. ఈ రెండు కారణాలవల్ల నేనీ పథకాన్ని ఆహ్వానిస్తున్నాను. పథకం రెండు విధాలుగా విజయాన్ని పొందుతుందని మన ఉపాధ్యాయుల హోదాను పెంచి వారికి ఆర్థికమైన కొన్ని సదుపాయాలను కల్గిస్తుందని విశ్వసిస్తున్నారు.

ప్రభుత్వం సర్క్యులర్

సెప్టెంబరు 5 వ తేదీన ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వైభవంగా జరపాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక సర్క్యులర్‌ను జారీచేసింది. ఈ సందర్భంలో ఉపాధ్యాయుల సంక్షేమనిధి జాతీయసంస్థ నిధులను సేకరిస్తుంది.

రాష్ట్రపతి జన్మదినోత్సవంనాడు ఉపాధ్యాయుల దినోత్సవం జరుగుతుంది. ఇది ద్వితీయ వార్షికోత్సవం.

భారతప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్, కృపాల్ రాష్ట్రవిద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్తకు లేఖ వ్రాశారు. క్రిందిగ్రేడు నిధికి రు 33 లక్షలు సమకూర్చాలని ఈ ఏడాది సాధ్యమైనంత ఎక్కువగా విరాళాలను సేకరించాలని వారు తమ లేఖలో కోరారు.

ఉన్నతస్థాయిలో ఈ దినోత్సవాన్ని జరపటానికి అధికారులు, అధికారులకు తమ సంస్థల సహాయాన్ని అందజేయాలని రాష్ట్రీ ఉపాధ్యాయుల సమాఖ్యవారు సమాఖ్యతాలూకు పరిషత్‌లు, సమితి విభాగాలకు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ హెల్తు ఇంజనీరింగ్ శాఖ

తిరుమల నీటి సరఫరా అభివృద్ధి పనులు

టెండరు నోటీసు

దిగువ తెలిపిన పనులకు క్రింది సంతకపుదారునిచేత ఆయా అయిటముల కెదురుగ తెలిపిన తేదీలవరకు నిర్ణీత ఫారములమీద సీలు చేయబడిన టెండర్లు అందుకొనబడును. టెండరుఫారములు, టెండరు డాకుమెంట్లను కోరు టెండరుదారులు క్రింది సంతకపుదారునికి క్రింద తెలిపిన తేదీలలో దరఖాస్తు చేయుచూ, టెండరు డాక్యుమెంట్లకై నిర్ణీత సొమ్ము చెల్లించిన ప్రకారము టెండరు పత్రములను జతచర్చవలెను. ఈ సొమ్మును "ఎగ్జిక్యూటివు యింజనీరు, పబ్లిక్ హెల్త్ కాకినాడ, ఇన్‌చార్జి ఆఫ్ తిరుపతి డివిజన్ వారికి పి.డబ్ల్యు.డి. III ఎ. ఆర్. ఖాతా క్రిందికు చెల్లించవలెను. టెండరు ఫారములకై ఒక దఫా చెల్లించిన సొమ్ము యెట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు ఫారములకై నిర్ణయించిన తేదీలకు తర్వాతి తేదీలలో టెండరు ఫారములు ఇవ్వబడవు. క్రింద తెలిపిన విధముగా ఆయా అయిటముల కెదురు తేదీలలో హాజరగు టెండరుదారులు లేక వారి ప్రతినిధుల సమక్షమున టెండర్లను తెరువబడును.

వరుస నెం.	పని వివరము	పనియొక్క సుమారు విలువ	ఎర్నెస్టు సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలము	కంట్రాక్టు రకము	టెండరు డాకుమెంట్లు సెల్బుటాక్సులో నవో టెండరు డాకుమెంట్లు ఖరీదు	టెండరు డాకుమెంట్లు జారీకై దరఖాస్తులను అందుకొను చివరి తేదీ	టెండరు అందుకొను చివరి తేదీ, కాలం	టెండర్లు తెరువబడు తేదీ, కాలం
1.	2.	3.	4.	5.	6.	7.	8.	9.	10.
1.	జోన్ నెం. I క్రి, గొట్టముల కనెక్షన్‌లతో గూడా 3,70,000 గ్యాలన్ల కపాసిటీ గంగ్రౌండ్ లెవల్ ఆర్. సి. సి. సర్వీసు రిజర్వాయర్ నిర్మాణం	రు. 1.99 లక్షలు	రు. 5000	6 నెలలు	ఎల్. ఎస్.	రు. 10-50	16-9-63 సా॥ 4 గంటలు	30-9-63 సా॥ 3 గంటలు	30-9-63 సా॥ 4 గంటలు
2.	జోన్ నెం.III క్రి, గొట్టములకనెక్షన్‌లతోగూడ 138000 గ్యాలన్ల కపాసిటీ గంగ్రౌండ్ లెవల్ ఆర్. సి. సి. సర్వీసు రిజర్వాయర్ నిర్మాణము	1.05 లక్షలు	2625	6 నెలలు	ఎల్. ఎస్.	10-50	16-9-63 సా॥ 4 గంటలు	30-9-63 సా॥ 2 గంటలు	30-9-63 సా॥ 3 గంటలు

ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్లను దాఖలు చేయు కంట్రాక్టర్లు మాత్రమే పైపనులకై టెండర్లు చేయు అర్హులు. టెండర్లు అంగీకరించుటకు ముందు అవసరమైనచో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందలి యే పబ్లిక్ హెల్త్ డివిజనులోనైనను రిజిస్ట్రేషన్ చేసిన ప్రూఫ్‌ను దాఖలు చేయవలెను. సూపరింటెండింగు ఇంజనీరు (పి.హెచ్.), ఈస్

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ తదియ

1963 సం॥ సెప్టెంబరు 6 శుక్రవారం బహుళ తదియ సా. 4-45; రేవతి రా. 11-28; వర్జ్యం ప. 12-43 ల 2-10 కు.

బ॥ చవితి సెప్టెంబరు 7 శనివారం శు. చవితి ప. 1-48; అశ్విని రా. 9-30; వర్జ్యం సా. 5-51 ల 7 19 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరికరి యప్రియమగు. తన
మనంబునకగు: దా
నొరులకు: నవి సేయకుని!
పరాయణము: పరమధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ తదియ శుక్రవారం

పాకిస్తాన్: అమెరికా

పైనా తనదాకా వస్తేగాని తెలియదన్నట్లు చైనాతో పాకిస్తాన్ పొరవిమానయాన ఒడంబడిక చేసుకున్నతర్వాతగానిపాకిస్తాన్ అనుసరిస్తున్న విధానం ఎంత ప్రమాద భరితమైనదో అమెరికాకు తెలిసి రాలేదు. ఇన్నాళ్లూ కాశ్మీర్‌ను తన కివ్వలేదని భారత్ పై అక్కసుతోనూ, కాశ్మీర్‌ను తన కిప్పించడంలో పాశ్చాత్యరాజ్యాలు గట్టిగా ప్రయత్నించడం లేదన్న ప్రణయకోపంతోనూ చైనా ప్రక్కన చేరినట్లు పాకిస్తాన్ పటిస్తున్నదని, నిజంగా అలా చేరాలన్న ఉద్దేశ్యం లేదని అమెరికా పొరపాటు పడింది. కాని ఇప్పుడు ఈ ఒడంబడిక ద్వారా పాశ్చాత్య సైనిక కూటాలలోని ఏ సభ్యత్వ రాజ్యమూ చేయని సాహసం చేసి, సైనిక కూటాల ప్రధాన లక్ష్యాన్నే దెబ్బతీయడం వల్ల అమెరికాకు కనువిప్పు అయింది. ఇక మాటలతో లాభం లేదని చేతలతో పాకిస్తాన్‌ను వంచాలని నిర్ణయించింది. ఆ నిర్ణయం ఫలితమే ఢాకాలో కొత్తగా మరొక విమానాశ్రయం నిర్మాణానికి ఇవ్వదలచిన 43 లక్షల డాలర్ల ఋణం ఇవ్వబోమని అమెరికా ప్రకటించడం.

ఇలా ఋణ సహాయాన్ని విరమించడంవల్ల చైనా పాకిస్తాన్ల విమానయాన ఒప్పందం అమలుపరుండ అంతరాయం కలిగించగలమని, పాకిస్తాన్‌కు కూడా ఇది చెంపపెట్టుగా ఉంటుందని అమెరికన్లు ఆశిస్తున్నారు. చైనా పాకిస్తాన్‌ల ఒప్పందానికి ఏపాటి అంతరాయం కలుగుతుందో చెప్పలేం గాని పాకిస్తాన్‌కు మాత్రం అమెరికా చర్య చీమకుట్టినట్లయినా లేదు. ఇప్పుడు అమెరికా విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ జార్జి బాల్ పాక్ అధ్యక్షునితోనూ, విదేశాంగమంత్రి భుట్టోతోనూ జరుపుతున్న చర్చలనుబట్టి, ఈ సంగతి మరింత స్పష్టమైంది. పైగా ఈ ఒప్పందం పట్ల అమెరికా నిరసనను, ఋణసహాయాన్ని ఆపడంలో అమెరికా ఉద్దేశాలను తెలిపి, చైనా పాకిస్తాన్‌ల సంబంధాల అంతర్యాన్ని లోతుపాతులను చర్చించడానికి వచ్చిన బాల్‌ను మధ్యవరచి, ఆయన దృష్టిని భారత్ పైకి మళ్లించాలని పాక్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. అమెరికా ఇచ్చిన, ఇస్తున్న ఆయుధ బలంతో భారతదేశం తమపై దురాక్రమణ చేస్తుందని లేని పోని భయం నటిస్తున్నారు. తమ కెవరిపైనా దురాక్రమణ వాంఛలేదని అన్ని రాజ్యాలతో స్నేహ సామరస్యాలే తమ ధ్యేయమని భారతదేశం ఎన్నిసార్లో ప్రకటించింది. భారత దురాక్రమణగురించి, పాకిస్తాన్ నిజంగా భయపడుతున్నట్లయితే నిర్యుద్ధ సంధి చేసుకోవచ్చని, అందుకు తాను సిద్ధంగా ఉన్నానని పదేపదే ప్రతిపాదించింది. అయినా ఇంకా భారతదేశం తమనేదో చేస్తుందని పాకిస్తాన్ గగ్గోలు సాగిస్తున్నదంటే చైనాతో స్నేహాన్ని సమర్థించుకోడానికి పన్నిన పన్నాగం తప్ప మరేమీ కాదు.

పాకిస్తాన్ అసలు ఉద్దేశ్యం చైనాతో చేరి భారత్‌ను ఎలా గైనా వంచాలని, ఈ సారి సరిహద్దు సంఘర్షణ చెలరేగితే చైనా వైపు తానొకవైపు సమస్టిగా దెబ్బతీయాలనే భారత ఉపఖండంలో తానూ ఒక దేశమేనన్న భారతదేశం పతనమైపోయిన నాడు తానుకూడ చైనాకు పాదాక్రాంతం కావలసివస్తుందన్న ఇంగితం పాకిస్తాన్‌కు లేదు. ఈ ఇంగితం కొరవడటానికి భారత్ పైగల గ్రుడ్డి ద్వేషమే ప్రధాన కారణం. ఇప్పుడు అమెరికాతోకూడా తల బిరుసుగా వ్యవహరిస్తున్నదన్నా, ఇదే మూలం.

ఈ తల బిరుసుతనాన్ని పోగొట్టి, భారత ఉపఖండం రక్షణలో పాకిస్తాన్ తన బాధ్యతను గుర్తెరిగేట్లు చేయాలనుకుంటే ఆ కీలకం అమెరికా చేతుల్లోనేఉంది. సైనికంగా, ఆర్థికంగా పాకిస్తాన్ మనుగడకు ఆధారం అమెరికా ఉదారంగా ఇస్తున్న సహాయం. ఆ సహాయం ధారాళంగా వస్తున్నంత కాలమూ, అమెరికా ఆట్టే పట్టించుకోనంత కాలమూ, పాకిస్తాన్ ఏ ఆటనైనా ఆడగలదు. ఏదో విరసన సూచకంగా ఒక విమానాశ్రయానికి కాద్దిపాటి సహాయాన్ని విరమిస్తామని బెదరించినంత మాత్రాన పాకిస్తాన్ భయపడి మంచిదారి తొక్కుతుందనుకోవడం భ్రమ. ఆయువు పట్టులు బిగించినప్పుడు కాని ఆట కట్టదు. ఇందుకు అమెరికా సిద్ధంగా ఉన్నదా; ఇప్పటికన్నా తీవ్రమైన చర్యలు తీసుకుంటుందా? అన్నది రావల్పిండి చర్చల పర్యవసానాన్ని బట్టి ముందు ముందుగాని తెలియదు.

యుగోస్లావియాలో కృశ్చేవ్ పర్యటన పూర్తి

రష్యా శాంతికాంక్షకు మార్షల్ టిటో జోహార్లు

బెల్గ్రేడ్, సెప్టెంబర్ 3. యుగోస్లావియాలో తమ రెండువారాల పర్యటన ముగించుకుని నేడు రష్యా ప్రధాని శ్రీ నికితాక్రుశ్చేవ్ ప్రత్యేక విమానంపై బెల్గ్రేడ్‌నుండి మాస్కోకు వెళ్లారు.

సోవియట్ సమయంలో ప్రసంగిస్తూ శ్రీ క్రుశ్చేవ్ అంతర్జాతీయ సమస్యలపై ఉభయుల సామరస్యధోరణిలో చర్చలు జరిపామని అని చాలా ఉపయుక్తంగా, ఫలవంతంగా వున్నాయని తెల్పారు.

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో యుద్ధాన్ని నివారించటం, నిజాలు, రాజ్యాల మధ్య సహకారాన్ని పెంపొందించటం, ప్రపంచ శాంతిని నిలబెట్టటంకన్నా ముఖ్యమైన కార్యం యింకొకటి లేదు అన్నారు.

అణ్వస్త్రపాటవపరీక్షల నిషేధానికి సంబంధించిన పరిమిత ఒప్పందం గురించి మాటాడుతూ వారు ఈ ఒప్పందం అంతర్జాతీయ ఉద్రిక్తతను కొంతవరకు తగ్గించిందని అన్నారు. శాంతియుత చర్యలద్వారా ఇతర దేశాలతో ఒప్పందానికొచ్చటానికి, విరిదేశాల ప్రజ మధ్య సంబంధాలను క్రీడలు పెంపొందించే సమస్యలను తొలగించటానికి రష్యా దృఢసంకల్పం చేసుకున్నట్లు తమకు సమ్మతి తోచిందని వారన్నారు. ఉభయదేశాల దృక్పథాలలో లేదా అనున్నట్టుకి వారిని గోరంతలు కొండంతలుగా చేసుకోవాలిన పనిలేదని వారు తెల్పారు.

శ్రీ క్రుశ్చేవ్ యుగోస్లావియా ప్రజలకు తమ శుభాకాంక్షలను అందజేశారు.

ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులు

ఆంధ్రప్రదేశ్‌లో ఆరుగురి ఎన్నిక: ప్రశంసాపాత్రమైన సామాజిక సేవ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: సమాజానికి ప్రశంసాపాత్రమైన సేవచేసిన 65 గురు అధ్యాపకుల పేర్లను కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది: ఈ సేవకు పరిగణనగా యీ సంవత్సరపు జాతీయ అవార్డులను వారికి బహూకరించటంజరుగుతుంది. ఈ అవార్డులు ఆంధ్రలో ఆరుగురికి లభించాయి.

ఈ అవార్డులకు ఎన్నిక అయిన వారిలో 45 గురు ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు 40 మంది సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలనుంచి యీ ఎన్నిక జరిగింది.

ఈ అవార్డులకు ఎన్నికయిన ప్రతి ఉపాధ్యాయునికి ఒక భాగ్యలాక్షంతో పాటు రు 500 నగదు లభిస్తుంది. న్యూఢిల్లీలో నిర్వహించే ఒక ప్రత్యేక ఉత్సవంలో యీ అవార్డులను బహూకరిస్తారు.

ఈ పథకం ప్రారంభించిన మొదటినుంచి యింతవరకు 344 మంది ఉపాధ్యాయులు యీ అవార్డులను స్వీకరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో యీ క్రింది వారికి అవార్డులు లభించాయి.

ప్రైమరీ ఉపాధ్యాయులు:

1 శ్రీ మాడిశెట్టి లక్ష్మణస్వామి సహోపాధ్యాయుడు, సమితి జూనియర్ బేసిక్ ఎలిమెంటరీ పాఠశాల, కరవ, కాకినాడ తాలూకా తూర్పు గోదావరిజిల్లా.

2 శ్రీ తాడికొండ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు, శ్రీ వెంకటేశ్వర ప్రత్యేక పంచాయితీ సమితి హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల, ఉండి, పశ్చిమ గోదావరిజిల్లా.

3 శ్రీ శేషం రామస్వామి, ఉపాధ్యాయుడు ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల కరీంనగర్.

4 శ్రీ ఉపాధ్య వెంకటశాస్త్రి, ప్రధానోపాధ్యాయుడు, పంచాయితీ సమితి ఎలిమెంటరీ పాఠశాల జిల్లెళ్ల, ఆళ్లగడ్డ తాలూకా, కర్నూలు జిల్లా.

సెకండరీ ఉపాధ్యాయులు

1 శ్రీ యం. శివానందరావు ప్రధానోపాధ్యాయుడు జిల్లాపరిషత్ హయ్యర్ సెకండరీ పాఠశాల, నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా.

2. శ్రీ ఆర్. టి. రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, పాకాల; చిత్తూరుజిల్లా.

ఇండోనీసియా సైన్యంలో చీలికలు

కమ్యూనిస్టుల ఎత్తులు

సింగపూర్, సెప్టెంబరు 4: ఉప్పతనికి చెందిన యుద్ధ ప్రవాహాన్ని విదేశీయులు తమ దేశపు వ్యాప్తి ఉపయోగించుకుని ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ చెప్పుకుంటున్నది.

సైన్యంలోని కింది ఉద్యోగులందరూ అప్పుడు కమ్యూనిస్టు సానుభూతి పరులుగా మారనీ ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం సభ్యుడు శ్రీ అన్వార్ సమాసీ అన్నారు అందువల్ల ఇప్పుడు సాయుధసేనలు, ఇండోనీషియా రక్షణమంత్రి తమపై చర్య తీసుకుంటే భయమేమీ లేదనీ వారు తెల్పారు. రక్షణమంత్రి ఇంతవరకు సైన్యంలోని కమ్యూనిస్టు వ్యతిరేక వర్గానికి నాయకత్వం వహించారు.

ఇండోనీషియా కమ్యూనిస్టులు సైన్యంలో కొత్త ఆర్థిక విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కమ్యూనిస్టులు. ఈ విషయమై యిటీవల తీరులబాటు జరిగినప్పుడు ప్రభుత్వం వారిని అణచటానికి సేవాదళాలను వినియోగించింది.

సాయుధసేనలో చెప్పదెట్టిన కమ్యూనిస్టులు వచ్చివేటంతో ఇటీవలి ప్రజలు, ప్రభుత్వమధ్య సంఘర్షణలు జరిగేసమయంలో సైనికులు విజయతీని నమ్మకోవటం తెలివి తక్కువపని అవుతుంది. (యూపీ)

సివిల్ అండ్ మిలిటరీ గెజెట్ వాసివేత

రావల్పిండి, సెప్టెం 4: ఇవ్వాళ్టినుంచి సివిల్ అండ్ మిలిటరీ గెజెట్ ఆనే పత్రికను మూసివేయడానికి గత రాత్రి ఆ పత్రిక యజమానివర్గంవారు నిర్ణయించారు.

ఈ పత్రిక లాహోరునుంచి వెలువడుతూ 94 సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తున్నది. కిప్లింగ్, పర్ విన్‌స్టన్ చర్చిల్‌లు ఒకప్పుడు ఈ పత్రికలో పనిచేసి వున్నారు.

ఈ పత్రికను మూసివేయడంవల్ల 200 మందికి ఉద్యోగాలపోతాయి. అందులో 91 మంది జర్నలిస్టులు.

సెకండరీ ఉపాధ్యాయులు

1 శ్రీ యస్. శివచిదంబరం పిళ్లై, ఉపాధ్యాయుడు, అరుణాచల హయ్యర్ ఎలిమెంటరీ (ఎయిడెడ్) పాఠశాల; పుల్లంకోయిల్, దెవమ్మపురం పోస్ట్, తిరుత్తరైపూండి తాలూకా, తంజావూర్ జిల్లా. 2. శ్రీ యస్. తాండవరాయ (ప్రధానోపాధ్యాయుడు, బి. సుబ్బరాయన్ ఉచిత హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల. వెం; 3 పి. పి. కోయిల్‌పిళ్లై, వాషర్‌మన్‌పేట, మదరస్ 3. శ్రీ యస్. చెల్లపాండ్యన్, ప్రధానోపాధ్యాయుడు, కె. యస్. ఎలిమెంటరీ పాఠశాల, కముతి, ముద్దుకలత్తూర్ తాలూకా, రామనాథపురం జిల్లా.

సెకండరీ ఉపాధ్యాయులు: 1 శ్రీ పి. గోవిందస్వామి ప్రధానోపాధ్యాయుడు, యస్. కె. వేలాయుధం ఉన్నతపాఠశాల, కురింజిపాడి పోస్ట్, దక్షిణార్కాట్ జిల్లా.

క్షయాధికపాస నిర్ణయం

పంచాంగకర్తలకు పైడి లక్ష్మయ్య హితవు

హైదరాబాద్, సెప్టెంబర్ 4. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ఇవాళ పేర్కొనాలోని వైద్య భవనములో శోభకృత్ నామసంవత్సర క్షయాధిక మాసాలను నిర్ణయించడానికి ఏర్పాటు అయిన పంచాంగ కర్తల, గణితజ్ఞుల అయిదు రోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ పండితులకైనవారు పంచాంగ ప్రతిష్ఠలను ప్రధానము చేసుకొనక, కూలంకషమైన చర్చలుచేసి నిర్ణయాలు ప్రజలకు పరిష్కారమవి చూపించవలసి హితవు పలికారు. జ్యోతిషశాస్త్రాన్ని పెడచెవిగాక ఒక టవి, శుభాశుభములు జరుగుచున్నదానికి ఎన్నికలైనవారు, పంచాంగకర్తలు సరియైన సిద్ధాంతములు సమన్వరించి గ్రహగతులు పంచాంగము చక్కగా తెలుపవలసిన కోరుతున్నారని చెప్పారు.

తిరుపతిలో సమరాత్రులు వచ్చేమాసము చేయాలనుకున్నారనీ, ఈమాసముగూడా కొంత చేస్తారనీ, దేవిధంగా శ్రీశైలం, విజయవాడ మున్నగు దేవస్థానములలో సమరాత్రులు జరుపవలసి వుంటుందనీ సూచించారు. పండితులు భిన్నవాదాలు తెలిపినా, వాదమ్ము ధర్మాన్ని తెలిస్తే ఇట్టి దన్నారు.

శ్రీ వి. టి. వి. రా[illegible] రుకు, పండితులకు, వేలేటి రామశాస్త్రి [illegible] లు సమర్పించారు. [illegible] శాస్త్రి సమావేశానికి [illegible] శాస్త్రుల్ల వెంకటాచార్య [illegible] తెలిపారు.

మద్రాసు రాష్ట్రం

ప్రైమరీ ఉపాధ్యాయులు

1. శ్రీ యస్. శివచిదంబరం పిళ్లై, ఉపాధ్యాయుడు, అరుణాచల హయ్యర్ ఎలిమెంటరీ (ఎయిడెడ్) పాఠశాల; పుల్లంకోయిల్, దెవమ్మపురం పోస్ట్, తిరుత్తరైపూండి తాలూకా, తంజావూర్ జిల్లా. 2. శ్రీ యస్. తాండవరాయ (ప్రధానోపాధ్యాయుడు, బి. సుబ్బరాయన్ ఉచిత హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల. వెం; 3 పి. పి. కోయిల్‌పిళ్లై, వాషర్‌మన్‌పేట, మదరస్ 3. శ్రీ యస్. చెల్లపాండ్యన్, ప్రధానోపాధ్యాయుడు, కె. యస్. ఎలిమెంటరీ పాఠశాల, కముతి, ముద్దుకలత్తూర్ తాలూకా, రామనాథపురం జిల్లా.

సెకండరీ ఉపాధ్యాయులు: 1 శ్రీ పి. గోవిందస్వామి ప్రధానోపాధ్యాయుడు, యస్. కె. వేలాయుధం ఉన్నతపాఠశాల, కురింజిపాడి పోస్ట్, దక్షిణార్కాట్ జిల్లా.

బియ్యం ఎగుమతులు

—రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యం

ఈ సంవత్సరం మే 24 న ఆంధ్రమంత్రి కలో "బియ్యం ఎగుమతిపట్ల రైల్వేవారి అశ్రద్ధ: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం' అన్న వ్యాసములో రవాణా స్థితిగతులు వివరంగా పేర్కొనబడ్డాయి. ఆనాటినుండి పరిస్థితులు మార్పులేకపోగా అధికారుల అశ్రద్ధ దూరాలోచనలేమి ఫలితంగా మరింత విషమించాయి.

రవాణా పరిస్థితులు ఆలోచించేముందు ఆంధ్రరాష్ట్రంలోని పంట పరిస్థితులను గురించి ఆలోచించటం అవసరము. శ్రీ పి. యస్. లోకనాథన్ తమ నివేదికకు అనుబంధంగా మన రాష్ట్రమండలి పంటలు 1959—60 లెక్కల ప్రకారం వరి పంటను గురించి ("పేజీ 56, 57 లో") ఈ విధంగా అంకెలు ఇచ్చారు

1959—60 లో పండిన పంట 37,75,000 మెట్రిక్ టన్నులు.

	మెట్రిక్ టన్నులు.
పంట	37,75,010
[illegible]లకు 12½ శాతం	4,71,876
[illegible]మునందరి ఖర్చు	10,57,002
రాష్ట్రమందరి మొత్తం } మిగులు	22,46,132
దాచబడినవి మొదలైనవి	4,49,226
ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయదగు మిగులు }	17,96,906

అనగా రాష్ట్రములో 1959—60 లెక్కల ప్రకారము 22 లక్షల టన్నులు ఎగుమతికి అనుకూలముగా మిగులు కన్పించుచున్నది. ఈ బియ్యము 1963—64 సం॥ లెక్కలప్రకారం 10 శాతం అభివృద్ధి కలిగినా, మిగులు 25 లక్షల టన్నుల వరకు ఉంటుంది. ఇది కనీస సంఖ్య మాత్రమే. ఎట్టి పరిస్థితులలోనూ ఈ మొత్తానికి తగ్గదు.

ఈ పరిస్థితులలో వాగన్ల సప్లై సుమారు 360 రోజులకు రాష్ట్ర మొత్తంగా నిత్యం వాగనుకు 20 టన్నుల చొప్పున 350 వాగన్లు కావలసి ఉంటుంది. కాని, ఇక్కడనే పరిస్థితి విపరీతంగా ఉన్నది. గుంటూరు జిల్లావారు తమ జిల్లా కొరత గలదని, వాగన్లు అవసరములేదని ఈమధ్య 'ఆంధ్ర పత్రిక'లో వ్రాసినారు. కాని రైల్వే అధికారులు వాగన్లు అవసరమైనవారికి ఇవ్వరు. అడిగినా సప్లై లేదని చెపుతారు.

బందరునుండి ప్రతి మిల్లరు గడచిన 12 మాసాలలోను అధమపక్షము 5 నుండి 10 వాగన్లు విజయవాడ, దాని పరివరములలోనున్న గుంటూరు, తాడేపల్లి, మంగళగిరి, నర్సారావుపేట, నత్తవల్లి వగైరా స్టేషన్లకు లారీలలో బియ్యాన్ని తీసుకు వెళ్ళి లోడుచేసి అనేక అవస్థలు పడ్డారు. ఇంకా పడుతున్నారు. ఈ విధంగా జరగడానికి కారణాలు (1) ఈ పై స్టేషనుల్లో ఏదో కొంత ధనం ఖర్చు చేస్తే రైల్వేవారు వర్తకులతో సహకరించి వాగన్లు వెంటనే సప్లై చేయడము, (2) బందరు పరివర స్టేషన్లలో గడిచిన మాసాలలో వాగన్లు కావలసిన అవసరాలలో 20 భాగం కూడా సప్లై చేయక పోవటం, (3) కేరళకు, బెంగుళూరు సిటీ, తదితర స్టేషన్లకు బందరు నుండి సమానముగా ఎగుమతి అవుతాయి కాని బందరునుండి కేరళకు ఎలాటుమెంటు ఇచ్చి నెల గడిచింది. మూడు మాసాలతరువరి 10 రోజులనుండి 15 వాగన్లు మాత్రము బెంగుళూరుకు ఇచ్చారు. మిగిలిన ఇతర స్టేషనులకు నెలకు 10, 15 మాత్రము ఇస్తున్నారు. ఇవి అవసరాలకు ఎంతవరకు సరిపోతాయన్న విషయంలో రైల్వే వారి బాధ్యత మాత్రం లేదు.

ఈ విషయము రైల్వేవారికి పూర్తిగా తెలియదని చెప్పలేము. ఎందుచేతనంటే రైల్వేవారికి, బందరు మిల్లర్లకు, వర్తకులు సెప్టెంబరు, ఇంకా అంతకుముందు అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. అనేక పర్యాయాలు విజయవాడలోని డివిజనల్ సూపరింటెండెంటువారిని స్వయంగా కలుసుకుని తమ కష్టాలు తెలియజేసారు. ఆగస్టు 4 వ తేదీన రైల్వే జనరల్ మేనేజరుకు స్వయముగా చెప్పుకోవటం జరిగింది. జూలై నెలలో వారి గౌరవార్థం జరిగిన విందులో సీ. ఆ. సూపరింటెండెంటు శ్రీ టి. యస్. ధార్ ఈ ప్రాంతమునుండి అపార ధాన్యాలు గత ఏడాది కంటే 50 శాతం ఎక్కువ వెళ్ళినాయన్నారు.

ఇదే ప్రకారం జనరల్ మేనేజరు కూడా ఆగస్టు మొదటి వారములో విజయవాడలో చెప్పియున్నారు. కాని, బందరు పరిస్థితి మాత్రము నిమ్నమాత్రము బాగుపడలేదు. రైల్వే బోర్డుతో బందరులోని ఒక వర్తకుడు స్వయముగా జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలో వారు సరియైన సమాధానాలు చెయ్యస్తామని హామీకూడా ఇచ్చియున్నా, ఆచరణలో ఎట్టి ఫలితం కనిపించలేదు. స్థానిక వర్తకులు, మిల్లర్ల సంఘాలు, జిల్లావాణిజ్య మండలి, హోలుసేలు వర్తక సంఘాలు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తేవటం జరిగింది. కాని, ఎట్టి ఉపయోగం జరగలేదు.

బందరులో వాగన్లు సప్లై బాగా తగ్గిన దనటానికి ఈ క్రింది లెక్కలే రుజువు చేస్తాయి:

మీటరు గేజి. 1961	1962 (5 నెలలో)	బ్రాడు గేజి. 1962	1963
1400	900	5 నెలలో ఆగస్టు 1 వ తేదీ వరకు 184	334

	1961 పూర్తి ఏడాది	1962 5 నెలలో	1962 6 నెలలకు	1963 ఆగస్టు 1 వరకు
బెజవాడనుంచి	602	307	46	42
కేంద్ర రాష్ట్రానికి	249	228	77	88
ఇతర స్టేషన్లకు	536	379	61	204
మొత్తం	1387	914	184	334
సరాసరి	115½	182	31	51

ఈ పై లెక్కలను పరిశీలించి చూస్తే నెలకు 181 వాగన్లు, అనగా రోజుకు 6 వాగన్లు ఎగుమతి అవుతుండేవి. కాని జూన్‌లో ఒక వాగను, ఏప్రిలులో 22వ్వు ఎగుమతి అయినాయి. ఇక కొంగు ఊరుకు, కేరళకు ఎగుమతి తగ్గి పోవడంలో మిల్లర్లు చాలా ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ

పిడుగు రామలింగయ్య

వచ్చి బియ్యము బెంగుళూరుకు, ఉప్పుడు బియ్యము కేరళకు ఎగుమతి జరక్క పోవుట వల్ల ఆ యా మిల్లులు పరిగా పనిచేయక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురికాబడుతున్నాయి.

ఉప్పుడు బియ్యం పూర్తిగా ఎగుమతి నిమిత్తమే తయారు చేయబడుతున్నాయి. కాని, వచ్చిబియ్యము విషయములో మార్కెటు పెరుగుటగాని, మరింత తగ్గుటగాని, వాగన్ సప్లై లేకపోవుట వలనే జరుగుతున్నది.

ఇక బందరుకు వాగను సప్లై తగ్గుటకుగల కారణాలు (1) మీటరు గేజిలో వాగనులు ఇనుప ఖనిజములతో నవో ఎక్కువగా వస్తుండేవి. బ్రాడ్‌గేజిలో ఇనుప ఖనిజము మద్రాసుకు, ఇతర పట్టణములకు తరలింపబడుచున్నవి. మైసూరు రాష్ట్రములోని హొస్పేట, బళ్లారి, బందరుకు 400 మైళ్ళ దూరములో నున్నది. వీనిని ఇతర స్టేషన్లకు తరలించుటవలే బందరుకు సప్లై అయ్యే కాళీ వాగన్లు పరుకులు దింపే వాగన్లు తగ్గిపోయాయి. (2) గూడ్సు బండ్లు ప్రతిదినము రాకపోవుటచే కాళీ వాగన్లు లేకుండా పోతున్నాయి. (3) వరకులు దింపిన కాళీ వాగన్లు పంచదారకు, ఎరువులకు ఇవ్వటంవల్ల బియ్యానికి వాగన్లు ఇవ్వలేక పోవటం, (4) బందరునుండి ఎగుమతులుచేసే మిల్లులు 72, ఇతర వర్తకులు మరో 10 మంది ఉన్నారు. వీరు నెలకు సుమారు 250 నుండి 300 వాగన్లు బియ్యము ఎగుమతి చేయగలరు. కాని, బందరులో మొత్తము 120 వాగన్లకు మాత్రమే ఇండెంట్లు బిజినెసు చేసుకుంటూరు. అవి కూడా ఆరు మాసాలకుకూడా పూర్తి కావు. అంటే నెలకు 20 నుండి 30 కూడా ఎగుమతికావు. ప్రస్తుతం అగస్టులో ఫిబ్రవరి (6 మాసాల క్రింద) లో రిజిస్టరు కాబడిన ఇండెంట్లు ఎలాటు చేస్తున్నారు. (5) రైల్వేవారు మరియొక విచిత్రమైన పద్ధతి నవలంబిస్తారు. జూలై 12 వ తేదీన సుమారు 40 వాగన్లు సప్లైచేసి ఎగుమతిచేయమన్నారు. ఇదే పద్ధతిలో ఒక్కొక్క స్టేషనుకు ముందుగా చెప్పకుండానే (ఉ: గుడ్లవల్లేరులో 50 వాగన్లు సప్లై చేయుటచే ఉప్పుడు బియ్యం స్టాకులేవందున అనేక ఇండెంట్లు నష్టానికి లోబడి రద్దు చేసుకోవలసి వచ్చింది) సంపుటవలన అనేక ఇండెంట్లు కాన్సిల్ అవుతున్నాయి. రైల్వేవారి సంగతి ఇలా ఉంది.

ఇక రాష్ట్ర ప్రభుత్వము మిగులు రాష్ట్రమగు మన రాష్ట్రమునందలి ధాన్యము, బియ్యము, ఇతర రాష్ట్రములకు (1) ప్రభుత్వమునకు ఆదాయము ఎక్కువగనట్లున్నూ, (2) వర్తకులు లాభం పొందునట్లున్నూ, (3) వ్యవసాయదారులకుతగినధరవచ్చునట్లున్నూ ఏర్పాట్లు చేసి ఎగుమతులను ప్రోత్సహించాలి. కాని ఇలా చేయడంలేదు రాష్ట్రప్రభుత్వము వారికి విశాఖపట్టణంలోని రైల్వేడివిజనల్ సూపరింటెండెంటుగారిపైగాని, మద్రాసులోని జనరల్ మేనేజరు ఆఫీసులపై ఏ విధమైన అధికారంగాని, ప్రభావంగాని లేనేలేదు. ఇంతమంది వర్తకులు బాధలు పడుతుంటే రాష్ట్ర మంత్రులకు వీలాంటి చీకు చింత లేకపోవటం, విషయాన్నిపూర్తిగా తెలిసి నిర్లక్ష్యంగా చూడటంవల్ల పరిస్థితులు విషమిస్తున్నాయి.

మైసూరులో మధ్యాహ్న భోజన పథకం

ఈ 13 న శ్రీ చెస్టర్‌బౌల్స్‌చే ప్రారంభోత్సవం

బెంగుళూరు, సెప్టెంబర్ 4: మైసూరు రాష్ట్రంలో మధ్యాహ్న భోజనపథకం అమలు కార్యక్రమానికి ఈ నెల 13 వ అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ ప్రారంభోత్సవం చేస్తారు.

'కేర్' (అమెరికా) సంస్థ సహాయంతో అమలుజరుపబడే ఈ పథకం క్రిందకు 7 వేలకుపైగా ప్రాథమిక పాఠశాలలువస్తాయి. దాదాపు 5 వేలమంది పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టడము జరుగుతుంది. 'కేర్' సంస్థ సహాయంతో ఈ పథకం అమలు జరుపబడుతున్న రాష్ట్రాలలో మైసూరు ఆరవది. దేశంలో బడికిపోయే పిల్లలు 65 లక్షలుంది ఈ పథకం ప్రయోజనాన్ని పొందుతున్నారు.

హైదరాబాదు, సెప్టెం 2: ఆత్యవసర పరిస్థితి దృష్ట్యా దేశంలో ఉత్పత్తిని అధికం చేయడం నిమిత్తం ఏర్పాటు చేయబడుతున్న ఉత్పత్తి సంఘాలలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వేయుకుగాను, హైదరాబాదులో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని [illegible]

సెప్టెంబరు మధ్యలో [illegible] ముక్తిరాబాద్ కార్మిక సంక్షేమ కేంద్రంలో ఈ కార్యక్రమం ఆరంభం అవుతుంది.

ఈ కార్యక్రమం 5 రోజులపాటు కొనసాగుతుంది.

చట్టబద్ధమైన ప్రపంచ ప్రభుత్వమే మానవాళికి శ్రీరామరక్ష

ప్రపంచ సమాఖ్యవాదుల సభలో నెహ్రూ, అట్లీల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

మానవజాతి మనుగడకూ, దేశదేశాలమధ్యా శాంతి సహకారాలకూ చట్టబద్ధమైన ప్రపంచ ప్రభుత్వం ఏర్పడటమే 'శ్రీరామరక్ష' కాగలదని ప్రధానమంత్రి నెహ్రూ, బ్రిటన్ కార్మికపక్షం మాజీ నాయకుడు లార్డుఅట్లీ నేడు ఉద్ఘాటించారు.

అటువంటి ప్రపంచ ప్రభుత్వమూ, దానికి అండగా ప్రపంచ పోలీసుబలగమూ ఏర్పడాలంటే నిరాయుధీకరణ మూ; వివాద నిర్ధారణమూ, జాతి విముక్తి అంతరించడమూ అవసరమనికూడా వారు ఉటంకించారు. అఖిల భారత ప్రపంచ సమాఖ్యవాదుల ప్రథమ మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఒక నవ్య మానవ ప్రపంచ నిర్మాణానికి భారతదేశం మార్గదర్శకం కాగలదనే ఆశనూ, విశ్వాసాన్నీ శ్రీ అట్లీ వెల్లడించారు.

శ్రీ అట్లీ ప్రత్యేకం ఈ మహాసభలో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చారు. వారితో వారి భార్యా కూడా వచ్చింది. లండన్‌నుంచి సరాసరి ప్రయాణానికి వాతావరణ పరిస్థితి అనుకూలం అయినందున కరాచీ మీదుగావారి విమానం ప్రయాణించింది. ఇక్కడ దిగి దిగటంలోటు అట్లీదంపతులు మహాసభ జరుగుతున్న భవనాని వీక్షించారు. సభికులంతా హర్షధ్వానాలతో వారికి స్వాగతంచెప్పారు

ప్రపంచం అంతటికీఒ

కొలంబో ప్రతిపాదనలు: చైనా వ్యతిరేకత

'ప్రావ్దా'లో నెహ్రూ ప్రసంగం ప్రచురణ ద్వారా ఎట్టకేలకు రష్యన్లకు వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 3: చైనా కొలంబో ప్రతిపాదనలను శేషురూపంగా అంగీకరిస్తేనే సరిహద్దు సంఘర్షణను శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి రెండు దేశాలమధ్యా సంప్రతింపుల సాధ్యమవుతాయని ప్రధాని నెహ్రూ మొన్న రాజ్యసభలో చెప్పినదానిని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' యథాతథంగా ఎట్టి ప్రచురించింది.

ప్రధాని నెహ్రూ ప్రసంగంలోని ఒక భాగాన్ని ఈ పత్రిక ఈ విధంగా ప్రచురించటం ఇదే ప్రథమం.

కొలంబో ప్రతిపాదనలను నెహ్రూ పూర్తిగా ఆమోదించలేదనే అంశాన్ని సోవియట్ పత్రికల ఇంతవరకూ సరోక్షంగా మాత్రమే ఉదహరిస్తూ వచ్చాయి. అందువేత 'ప్రావ్దా' ఇప్పుడు ఆ విషయాన్ని మాటగా స్పష్టంగా ప్రకటించటం విశేషమేనని పరిశీలకులు భావిస్తున్నారు.

రాజ్యసభలో విదేశీ వ్యవహారాల చర్చకు ఉపక్రమిస్తూ ప్రధాని నెహ్రూ చేసిన దీర్ఘోపన్యాసంలోని భాగాలను 'టాస్' వార్తాసంస్థ సంగ్రహంగా 'ప్రావ్దా' ప్రచురించింది. ఈ వార్తా వివేదిక ఒక ఆకర్షణీయమేర వుంది.

చైనాతో సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవటానికి సైనిక వర్జితమైన మరియు పరస్పర అంగీకారకరమైన విధానమే శ్రేయస్కరమనీ, ఎందుకనగా యుద్ధం అంటే అది భారత్ ఇంతవరకూ అనుసరిస్తూ వచ్చిన విధానానికి విరుద్ధమేకక, పరస్పరకూడదనీ శ్రీ నెహ్రూ అన్నమాటలు కూడా ఈ వార్తా నివేదికలో వున్నాయి.

శ్రీ నెహ్రూ నిరాయుధీకరణనూ, శాంతియుత సహజీవన విధానాన్ని బలపరుస్తూ మాట్లాడారనీ, భారతదేశం ఏ రాజ్యకూటమిలోనూ చేరకుండా విధానాన్ని అనుసరిస్తూనే ఉంటుందని ఆయన ఉద్ఘాటించారనీకూడా ఈ వార్త పేర్కొన్నది.

సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే శ్రీ నెహ్రూ నైజాన్ని సోవియట్ ప్రభుత్వపత్రిక 'ఇజ్వెస్టియా' ఇటీవలే ఒక వ్యాసంలో సంపూర్ణంగా సమర్థించింది. ఈ శరదృతువు ఆరంభపు రెండవ పక్షంలో ఇంకా సరిహద్దు తగాదాలను అయుధాల బలంతో పరిష్కరించుకో జూనటం వివాదాస్పదమవుతుందని ఆ వ్యాసం హెచ్చరించింది.

సోషలిస్టు విస్తరణదేశాల సరిహద్దుల సమస్యను తొలగించలేదు. కాని సోషలిజంలో సరిహద్దుల నిర్ణయం ప్రజల అభిప్రాయ, అభిమతాలకు అనుగుణంగా ప్రజాస్వామిక మార్గంలో జరగాలి.

తదనుసారమే సోవియట్ యూనియన్ ఇరాన్, అఫ్ఘానిస్తాన్, పోలాండ్ ప్రభృతి దేశాలతో సరిహద్దులను స్నేహ సద్భావాల ప్రాతిపదికగా శాంతియుతంగా వర్తుబాటు చేసుకొన్నది.

ఎక్కడ రాజ్యసమితి ఆశయప్రణాళిక నిర్దేశించినట్లు దేశదేశాలమధ్య సరిహద్దు తగాదాలను సంప్రతింపులు మొదలైన శాంతియుత పద్ధతుల ద్వారా, పరస్పరం సర్వం సహాధికారాన్ని గౌరవించుకొనే ప్రాతిపదికపై పరిష్కరించుకోవటం దేశదేశాలమధ్య సంబంధాలను మెరుగొనర్చుతుంది. శాంతిని, శాంతియుత సహజీవనాన్ని ప్రవర్తిల్లజేస్తుంది. అని ఆ వ్యాసంలోవుంది.

కైరాన్ వర్తనపై సుప్రీంకోర్టు వ్యాఖ్య

చర్చకు అభ్యంతరమైతే లోక్‌సభ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: పంజాబ్ శాసన సభ్యుడు డా. ప్రతాప్‌సింగ్ బటీసుకు అనుమతిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై చర్చ జరిపాలని నేడు లోక్‌సభలో ప్రతిపక్షాలవారు కోరారు. ఈ కేసులో పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ అనుచితవర్తనం బయట పడుతున్నదని వారన్నారు.

శ్రీ ప్రకాష్ వీర్‌శాస్త్రి (జన) ఈ విషయాన్ని సభ ముందుకు తీసుకునివచ్చారు. కాని సభ్యుడు ప్రతిపాదించిన విరామతీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు సభాపతి తెల్పారు.

కాని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తూ ఒక తీర్మానం ప్రతిపాదించబడిందని సభాపతి చెప్పారు. తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యులు ఈ మధ్యాహ్నం లేదా సాయంత్రం కావాలని విరోధులంతో ఈ విషయాన్ని చర్చకు తీసుకుని రావలసిన అవసరాన్ని తమకు నచ్చజెప్పాలని వారుకోరారు తమకు నమ్మకంతోనే తప్పకుండా చర్చకు అనుమతిస్తామని వారు హామీనిచ్చారు.

పంజాబ్ ముఖ్యమంత్రి కార్యకలాపాలవల్ల పంజాబ్ ప్రభుత్వోద్యోగుల మధ్యనైతికవాతావరణం ఏర్పడిందని సుప్రీంకోర్టు తీర్పునుబట్టి తెలుస్తున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

శాస్త్రి ప్రభుత్వ వ్యవహారాలు సరిగాలేనప్పుడు జోక్యం కల్గించుకోవలసిన ప్రత్యేక బాధ్యత కేంద్రానికున్నదని వారు చెప్పారు.

వార్తాపత్రికలలో వచ్చినదానిని తాము సాక్ష్యంగా తీసుకోలేమని రాష్ట్రప్రభుత్వం సరిగా పనిచేయలేక పోతున్నట్లు నిరూపితం కాలేదని అందువల్ల ఈ తీర్మానాన్ని అంగీకరించలేమని సభాపతి తెల్పారు.

ఈ ముఖ్యమంత్రిపై సభలో ఆరోపణలు రావటం, ప్రధానికి ఫిర్యాదుచేయటం కొత్తకాదని అయినప్పటికీ ఎటువంటి చర్యను తీసుకోవటం జరగలేదని శ్రీ రంగా అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రతి తమవద్ద ఉన్నదని దానిని సభకు సమర్పించగలమని వారుచెప్పారు.

మధ్యాహ్నం సంప్రతింపులు జరిపే సమయంలో ఈ ప్రతిని తమకు చూపించమని సభాపతి వారినికోరారు.

అల్లూరి మృతికి రాజ్యసభ సంతాపం

స్వశక్తితో పైకి వచ్చిన నాయకుడని ఉపరాష్ట్రపతి జోహార్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: అల్లూరి సత్యనారాయణ రాజు మృతికి సంతాపం తెలుపుతూ, ఆయనఎడ గౌరవ సూచకంగా రాజ్యసభ ఇవాళ ఒకనిముషం సేపు మౌనం పాటించింది.

రాజ్యసభ అధ్యక్షులు, ఉపరాష్ట్రపతి అయిన డా॥ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, అల్లూరి ఎంతో కష్టపడి స్వశక్తిపై ఆంధ్ర కాంగ్రెస్ నాయకస్థానాన్ని అందుకున్నారని, సమర్థుడేగాక, నాయకత్వానికి విశిష్టమైన లక్షణాలు ఆయనలో ఉన్నపని అన్నారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

సమితి భారత ప్రతినిధివర్గం నాయకురాలు

బొంబాయి, సెప్టెంబర్ 3: ఉపరాష్ట్రపతి గవర్నర్, సమితి సర్వప్రతినిధి సమావేశానికి వోజరయ్యే భారత ప్రతినిధివర్గానికి నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేటి రాత్రి విమానంపై బొంబాయినుండి కెరోకు వెళ్లారు. వారు ఘనా, ఆస్ట్రేలియాలను సందర్శించి తర్వాత న్యూయార్కును చేరుకుంటారు.

శ్రీమతి విజయలక్ష్మిపండిట్ సెప్టెంబరు 7 నుండి 9 వరకు మూడురోజులపాటు నైరోబీలో విశ్రమిస్తారని నేడు లాగోస్‌లో అధికారికంగా ప్రకటించబడింది.

న్యూయార్కు మార్గంలో లండన్‌కు వెళ్లవలసియుండు వారు నైజీరియా ప్రధాని సర్ అబూబాకర్ తఫావా బలేవాను, విదేశాల మంత్రి శ్రీ జాజా వెమారాను కలుసుకుంటారు.

మద్రాసులో మొన్న జానపద నృత్యప్రదర్శనం ఇచ్చిన మధ్యప్రదేశ్ నర్తకీ బృందం.

మన భూభాగానికి చైనా రాక్షసమణకు కొలంబో ప్రతిపాదనలు అడ్డురావు

నెహ్రూ హామీ: గడువు నిర్ణయించి ప్రతిపాదనలను పదలుకోవాలనటం అర్థంలేదని ప్రధాని వ్యాఖ్య

జేమ్స్ డబ్ల్యు. బేకర్,
అమెరికా సమాచారశాఖ కొత్త ఆడియో - విజుయల్ ఆఫీసరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: కొలంబో ప్రతిపాదనలను భారతదేశం ఆమోదించటం భారతదేశానికే అత్యంత ప్రయోజనకరమని ప్రధాని శ్రీ నెహ్రూ ఈ వేళ రాజ్యసభలో అంతర్జాతీయ వ్యవహారాలపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ ఉద్ఘాటించారు.

భారతదేశం కొలంబో ప్రతిపాదనలను తొందరపడి ఆమోదించిందంటూ వచ్చిన విమర్శకు ప్రత్యుత్తరమిస్తూ, భారత ప్రభుత్వం జాగుచేస్తు ఉండుందని కొన్నితడవలు ఆరోపణలు రావటంకన్నదనీ, ప్రభుత్వం తొందరగా ఒక నిర్ణయానికి వచ్చిందన్న సమర్థ వినటం ఇదే మొదటిసారి అనీ ప్రధానమంత్రి అన్నారు. భారతదేశం కొలంబో ప్రతిపాదనలను ఆమోదించకుండా చైనా లోక్కిన పద్ధతియే అనుసరించిఉంటే అది భారతదేశంద్వస్థ్యాన్ని పూర్తిగా తప్పు. దానివల్ల ఆచరణరీత్యానైతేనేమి, సూచనీకంగానైతేనేమి చైనాకు మంచిప్రయోజనం కలిగేది. చైనా షరతులు పెట్టిందని విమర్శించే అవకాశం భారతదేశానికి ఉండేదికాదు. యథార్థానికి ఆ ప్రతిపాదనలను ఆమోదించటం భారతదేశానికే అత్యంత ప్రయోజనకరమని ప్రధానమంత్రి వివరించారు.

కొలంబో ప్రతిపాదనలు వివాద పరిష్కారానికి చేయబడిన ప్రతిపాదనలు కావనీ, భారత-చైనాదేశాలు రెండూ సమావేశమై తమ సమస్యను చర్చించుకునేందుకు తగువాతావరణం సృష్టించటమే వాటి లక్ష్యమనీ శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు. "అందువల్ల పరిష్కారం కుదుర్చుకొనేదానికి మనమేదో తొందరపడి కొన్నిప్రతిపాదనలు ఆమోదించటం, ఆమోదించక పోవటం అనే ప్రసక్తే లేదు. చర్చకు దారితీయగల వాతావరణాన్ని సృష్టించడానికే తోడ్పడటం మినహా మనం చేసినదేమీలేదు" అని వారు అన్నారు.

కొలంబో ప్రతిపాదనలు [illegible] ఆమోదించటం, అంతమోదించకపోవటం [illegible] లేదని శ్రీ నెహ్రూ చెప్పారు. [illegible] తరువాత కొలంబో ప్రతిపాదనలు [illegible] తాయనీ, ఫలానా తేదీ లోపల [illegible] వర్తించవనీ అనటం అర్థరహితమైన [illegible] అని ఎలాగూ అమలులోకి రాలేదు. [illegible] ఆమోదించలేదు కాబట్టి, చర్చ తీసుకొనేదానికి తగుకాలం పక్కన భారతదేశం నడే విరోధించుకున్న అడ్డం వచ్చేదేమీ లేదు, ఆచరణ సాధ్యమనీ, సైద్ధాంతికంగా అవకాశం ఉన్నదని భావిస్తే భారతదేశం అటి చర్య తీసుకొనవచ్చు. అది కేవలం భారతదేశం మీద ఆధారపడిఉన్న విషయమేకాని, ఎదరి పక్షం ఏమిచేస్తుంది ఏమిచెయ్యదు అన్నవివరం మీద ఆధారపడిరాదు.

కాగా భారతదేశం ఈ సందర్భంలో చైనా ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించి ఒప్పందం కుదిరితే అవకాశాలు మెరుగుగా కనిపించటంలేదని కూడా శ్రీ నెహ్రూ తెల్పారు. కాని తలుపులు బిగించుకుని, భారతదేశం చైనాతో పరిష్కారం కుదుర్చుకోనే కుదుర్చుకోవటం భారతదేశం సిద్ధాంతాలకే విరుద్ధమన్నారు.

చైనా విమానాలు భారత్‌పై ఎగురనిచ్చేదిలేదు

చైనా-పాకిస్తాన్ విమానయాన ఒప్పందం గూర్చి, ఆ ఉభయదేశాల విమానాలను భారతభూభాగంమీద ఎగురనివ్వరాదంటూ వచ్చిన సూచనను గూర్చి మాట్లాడుతూ, ఆరేండింటిలో ఏదేశం ఈ సందర్భంలో భారతదేశం అనుమతికోరలేదని ప్రధానమంత్రి చెప్పారు. ఆ ఒప్పందాన్ని గూర్చి వార్తాసంస్థలకిలో తాము చదివామన్నారు. ఇక రెండవ విషయమేమంటే ఈ ఒప్పందం సంగతి ఎట్లా ఉన్నా, చైనాకు సంబంధించినంతవరకూ భారతదేశం ఆదేశం విమానాలను అనుమతించరాదనే నిధానాన్నే అనుసరిస్తుందనీ, ఇప్పటికూడా దాని కొనసాగిస్తుందనీ చెప్పారు. పాకిస్తాన్ విషయంలో భారతదేశానికి ఆదేశానికిమధ్య కొన్ని వివాదాలు ఉన్నాయనీ, వాటి సమసరించి ఆదేశం విమానాలు ఈదేశంమీద, ఈ దేశం విమానాలు ఆ దేశంమీద ఎగురవచ్చునని తెల్పారు.

బహుశా ఈ కొత్త ఒప్పందం (పాక్-చైనా ఒప్పందం)పై ఏర్పాటులోని కొన్ని ప్రత్యేక అంశాలప్రకారం వస్తుందేమో నన్నారు ఏమైనప్పటికీ ఈ సమస్య ఉత్పన్నమయ్యేవరకు మనం సమాధానం చెప్పలేమని వివరించారు.

సమష్టి విమాన శిక్షణ విన్యాసాలు

సమష్టి విమానశిక్షణ విన్యాసాల సంగతి ప్రస్తావించి, కొందరు సభ్యులు పేర్కొన్నట్లుగా భారతదేశంలో విదేశీ స్థావరాలు ఏర్పాటు కావటంవంటి పరిణామాలకు ఆ విన్యాసాలకు ఎట్టి సంబంధంలేదని ప్రధానమంత్రి స్పష్టంచేశారు. విదేశీస్థావరం ఏర్పాటుకానేకాదు. విదేశీ విమానాలు ఇక్కడకు వస్తాయి. రాడార్లను నెలకొల్పి కొందరు భారతీయ నైపుణ్యాకలను సిబ్బందికి వాటి వినియోగంలో శిక్షణ ఇస్తారు. "ఈ ఒప్పందంవల్ల మన తటస్థవిధానానికి అంతరాయం కలుగుతుందని నేను అనుకోను" అని ఆయన తెల్పారు.

చైనీయుల దాడి అనంతరం భారతదేశం తన మిత్రదేశాలను పెద్దపెట్టున సహాయం కోరలసివచ్చింది. మామూలు పరిస్థితులలో నైతే భారతదేశం ఈపనిచేసేదికాదు. ఈ సహాయము స్వీకరిస్తున్నంత మాత్రంచేత మన తటస్థవిధానానికి ఎట్టి విఘాతం కలుగదని భారతదేశం సహాయంచేసిన ఆయా దేశాలకు స్పష్టంచెయ్యనే చేసింది.

విదేశీ సైనిక సహాయం

భారతదేశం విదేశీ సైనికదళాల సహాయం స్వీకరించాలంటూ శ్రీ ఎం. రత్నస్వామి (స్వతంత్ర), చేసిన వాదాన్ని ప్రస్తావించి, శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "నిజమే అలాంటి సమయం ఎన్ని అయినా ఎందుకు చెప్పకూడదు? భారతదేశాన్ని మరొకరికి ఎందుకు దత్తం చెయ్యకూడదు? మన స్వాతంత్ర్యాన్ని అంతమొందించుకు చేసేం? ఆత్మరక్షణ చేసుకోలేని బలహీనులమని ప్రపంచానికి చాటిచెప్పకుంటేనేం?"

శ్రీ రత్నస్వామి: అర్థం తగ్గించుకునేందుకే నేను ఆ సూచనచేశాను

శ్రీ నెహ్రూ: పొదుపు చెయ్యటమే సభ్యుని అభిప్రాయమని నేను అంగీకరిస్తున్నాను.

శ్రీ రత్నస్వామి: ఆ సహాయం ఫలప్రదం అయ్యాక తిరిగి వెళ్లిపోవలసిందని మనం వారిని (విదేశీ సైనిక దళాలను) కోరవచ్చు.

శ్రీ నెహ్రూ: గౌరవ సభ్యుడు మంచి పండితులు భారతదేశ చరిత్రగాని, తదితర దేశాల చరిత్రగాని వారికి ఎంతో కొంత తెలిసిఉంటే అలాంటి సహాయం మరొకవిధంగా ఫలప్రదం అవుతుందని తెలిసేదే.

ఈ వాదంవల్ల ఉత్పన్నమయ్యే విన్నపాయాలతాభావం ఏదేశానికైనా అపాయకరమేనని ఆయన అన్నారు." ఈ సభలో ఉన్నవారెవరికీ నిన్నపాయతాభావం లేదని నేను నిశ్చయంగా చెప్పగలను, ఇతరుల సహాయం స్వీకరించటం ఒక ఎత్తుకాని అవని మనం చేయ్యలేమనీ, మనం రక్షించుకోవలసిన మన స్వాతంత్ర్యాన్ని ఇతరులు రక్షించవలనీ అనిపించేట్లు చేయటం ప్రమాదకరమైన సహాయం." అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ఎంతటి అగ్రరాజ్యాలైనా భారతదేశానికి అలాంటి సహాయం చెయ్యలేవని చెబుతూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "వారు మనకు ఆయుధాలు ఇవ్వగలరు గాని, మనుష్యులను ఇవ్వలేరు, వారు (మనుష్యులు) మనం ఎదుకూ పనికిరరు. ఆచరణదృష్ట్యా ఇచ్చితంగా చెప్పాలంటే, ఆయుధాలు ఇవ్వటం మినహా, ఆ పర్వతప్రాంతాలలో భారతీయ సైనికులకంటే బాగా పోరాడగల సైనికులను అభివృద్ధి చేయగల దేశమేదీ ఈనిశాంత ప్రపంచంలో లేదు."

"ఆధునిక యుద్ధంలో బహు క్లిష్టమైన ఆయుధాలు వినియోగిస్తున్నారు. ముఖ్యంగా అంతరిక్షంనుంచి రకరకాల రాకెట్లు ప్రయోగిస్తున్నారు. ఈ సందర్భంలో భారతదేశం బాగా అభివృద్ధిచెందిన దేశాలతో పోటీ చేయలేదని స్పష్టం అవుతూనే ఉంది. అందువల్ల అలాంటి కొన్ని ఆయుధాలను వారివద్దనుంచి పుచ్చుకుంటాం. కాని మనిషికీ, మనిషికీ మధ్య పోటీలో మనం ఎవ్వరికీ తీసిపోము. వర్షాలలో జరుగుతున్న ఈ యుద్ధంలో మనం సంక్లిష్టమైన ఆయుధాలు వినియోగించుకోవటం సమంజసంగా ఉండేపాలేదు. అయితే విధరకు ఎటుతిరిగి, మానవుడిమీద ఆధారపడకతప్పదు. అత్యంత అధునికమైన ఆయుధాలు ఉన్నా అమెరికాకైనా స్వంకొంయాలో పాడిన పరాజయాలే ఇందుకు తార్కాణంగా పేర్కొనవచ్చు.

సమితిలో భారతదేశం పోర్చుజాను బలపరచాలంటూ శ్రీ ఎ. డి. మణి (ఇండిపెండెంట్) చేసిన సూచనను శ్రీ నెహ్రూ తిరస్కరించారు. అట్లా చేసినట్లయితే గత 13 ఏళ్లుగా మనంచేసిన కృషి అంతా తలక్రిందులైపోతుందనీ, అంతర్జాతీయ రంగంలో మనం తెలివితక్కువవారమని సూచించుకుంటామనీ వివరించారు. అంతేకాక పోర్చుజాదీవిని చైనా అని పేర్కొనటం తుచ్ఛపాంపాటని తెల్పారు.

హైద్రాబాదువార్తలు

ఇద్దరు ఆంధ్రులకు జీవనరక్షా పతకాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైద్రాబాదు, సెప్టెంబరు 4: వాగర్జునసాగర్‌వద్ద పనిచేస్తున్న ఇద్దరు ఆంధ్రులకు రాష్ట్రపతి జీవనరక్షా పతకాలను బహూకరించారు.

వీరిలో శ్రీ ఇబ్రహీంకు ప్రథమ శ్రేణి పతకము, శ్రీ కె.సి. మొహమ్మద్‌కు ద్వితీయ శ్రేణిపతకము లభించాయి.

ఈ ఇద్దరు గూడా ప్రాణాలకు తెగించి, దామరచర్ల వద్ద నీళ్లలో చిక్కుకుపోయిన కార్మికులను రక్షించి అద్భుత సాహసాన్ప్రదర్శించారు.

ఎరువులవాడకం పథకం: అదనపుఋణం మంజూరు

హైద్రాబాద్, సెప్టెంబర్ 4: తెలంగాణాలో సాంద్ర వ్యవసాయ కార్యక్రమం అమలు జరుగుతున్న నాలుగుజిల్లాల (మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, నిజామాబాదు)లో అదనంగా పరపతి సౌకర్యాలు కలిగించేనిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక్కొక్క జిల్లాకు రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల అదనపు ఋణం మంజూరు చేసింది.

సవరించబడిన సాంద్ర వ్యవసాయ కార్యక్రమం

హైద్రాబాదు, సెప్టెంబరు 4: సాంద్ర వ్యవసాయ పథకాన్నిగూర్చి ప్రజలలో ఉత్సాహాన్ని కలిగించడానికీ, ఇంతకు పూర్వమే పంచాయతీ సమితులలోవున్న దృశ్య, శ్రవణ సాధనసామగ్రి వాడకంలో వ్యవసాయ విస్తరణాధికారులకు ఒకవిధమైన శిక్షణను యిచ్చేందుకూ వ్యవసాయ డైరెక్టరేటుకు సంబంధించిన ప్రచార విభాగంవారు ఉద్దేశించారు. 10 జిల్లాలలో సవరించబడిన సాంద్ర వ్యవసాయ పథకాన్ని, రెండు జిల్లాలలో మెట్టభూములలో తీవ్రతర సేద్యాన్ని ప్రవేశపెట్టేందుకు ఒక ప్రచార ఉద్యమాన్ని ప్రారంభిస్తారు. ఈ ప్రచార కార్యక్రమం ఒక్కొక్క జిల్లాలో రెండు రోజులపాటు వుంటుంది. సాధారణంగా ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యాలయాలోగాని, లేదా జిల్లా వ్యవసాయాధికారి తెలియజేసిన తాలూకాలో గాని జరుగుతుంది. ఈ పథకం సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఆచరణలోకి వస్తుంది.

80 మందివున్న స్విస్ విమానానికి ప్రమాదం

ఇంటిమీద కూలి నిప్పు అంటుకున్నవైనం: ప్రయాణికులందరి దుర్మరణం

జూరిచ్, సెప్టెంబరు 4:

80 మంది ప్రయాణికులతో బయలుదేరిన స్విస్ 'కాడ్వెత్' విమానం ఒకటి నేడు ఆర్గోవ్ రాష్ట్రంలోని ఒక జిల్లాలో ప్రమాదానికి గురి అయింది.

ఈ ప్రమాదం డూరెస్ సమీపంలో జరిగింది.

ఈ విమానాన్ని 74 మంది ప్రయాణికులు మాట్లాడుకొని అందులో బయలుదేరారు. అది ప్రమాదానికి గురియై ఒక ఇంటిమీద పడిందని, అ యింటికీ, విమానానికీ నిప్పు అంటుకున్నదని, అందుల్లో విమానంలోనివారేగాక, ఆ యింటిలో నివాసిస్తున్న వారుగూడా మరణించి వుండవచ్చునని స్విస్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

ఈ విమానం జూరిచ్‌నుంచి జెనీవామీదుగా రోమ్‌కు పోతూవుండగా ఈ ప్రమాదం సంభవిస్తోంది.

ఇందులో ప్రయాణం చేస్తున్నవారిలో కొందరు బ్రిటిష్‌వారుగూడా వున్నట్లు తెలుస్తున్నది.

ఈ ప్రయాణీకులుగాక, అ విమానంలో 6 గురు వైమానికులు గూడా వున్నారు.

ప్రమాదం జరిగినవోటికి అధికారులు కారులతో అంబులెన్సులతో బయలుదేరి వెళ్లారు.

ఈ ప్రమాదంలో ఆ విమానంలో ప్రయాణం చేస్తున్న 80 మంది మరణించారు. వారిలో అరుగురు విదేశీయులు వున్నారు. 40 మంది స్విస్ గ్రామస్థులుగూడా ఈ ప్రమాదంలో మరణించారు.

అలాంటి కొన్ని ఆయుధాలను వారివద్దనుంచి పుచ్చుకుంటాం. కాని మనిషికీ, మనిషికీ మధ్య పోటీలో మనం ఎవ్వరికీ తీసిపోము. వర్షాలలో జరుగుతున్న ఈ యుద్ధంలో మనం సంక్లిష్టమైన ఆయుధాలు వినియోగించుకోవటం సమంజసంగా ఉండేపాలేదు. అయితే విధరకు ఎటుతిరిగి, మానవుడిమీద ఆధారపడకతప్పదు. అత్యంత అధునికమైన ఆయుధాలు ఉన్నా అమెరికాకైనా స్వంకొంయాలో పాడిన పరాజయాలే ఇందుకు తార్కాణంగా పేర్కొనవచ్చు.

సమితిలో భారతదేశం పోర్చుజాను బలపరచాలంటూ శ్రీ ఎ. డి. మణి (ఇండిపెండెంట్) చేసిన సూచనను శ్రీ నెహ్రూ తిరస్కరించారు. అట్లా చేసినట్లయితే గత 13 ఏళ్లుగా మనంచేసిన కృషి అంతా తలక్రిందులైపోతుందనీ, అంతర్జాతీయ రంగంలో మనం తెలివితక్కువవారమని సూచించుకుంటామనీ వివరించారు. అంతేకాక పోర్చుజాదీవిని చైనా అని పేర్కొనటం తుచ్ఛపాంపాటని తెల్పారు.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, సెప్టెంబరు 4: న్యాయ, సమాచారశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్నరాత్రి బయలుదేరి కారులో మద్రాస్ వెళారు, 5, 6 తేదీలలో మద్రాస్‌లో వుండి 7 వ తేదీన ఉదయం పుదుచ్చేరి వెడతారు మరల 9 వ తేదీన మద్రాస్‌లో బయలుదేరి కాలి. నాజర్జున సాగర్‌ల మీదుగా 10 వ తేదీ మధ్యాహ్నం తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 5 వ తేదీన బయలుదేరి గూడూరుమీదుగా తిరుమలై వెడతారు. 8 వ తేదీ ఉదయం తిరుమలైనుంచి బయలుదేరి 9 వ తేదీ జి. టి. లో రాజధానికి తిరిగి వస్తారు.

దక్షిణ వియత్నాంలో బౌద్ధుల బాధలు

సమితిలో చర్చకు పెట్టడానికి ఆఫ్రో ఏషియా రాజ్యాల నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్), సెప్టెంబర్ 4:

సెప్టెంబర్ 17 వ తేదీనుంచి జరిగే ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభలో దక్షిణ వియత్‌నామ్ వ్యవహారాలపై చర్చకు ప్రాధాన్యం యివ్వాలని కోరడానికి 56 రాజ్యాల సభ్యత్వం కల ఆసియా, ఆఫ్రికావర్గం నిన్న నిర్ణయించింది.

సెక్రటరీ జనరల్ ప్రాంతీయ ప్రతినిధి శ్రీ గెర్సాన్ కాలియర్ అధ్యక్షతను జరిగిన ఆసియా ఆఫ్రికా రాజ్యసమితి సమావేశంలో పైనిర్ణయం తీసుకోబడింది.

సింహళ ప్రతినిధి సర్ సెనెంట్ గుణవర్దనే సమితి ప్రత్యేక సమావేశం జరిపించేందుకు ఇంతకుముందు ప్రయత్నించారు. దక్షిణవియత్‌నామ్‌లో మానవ నృత్యాలను మట్టుపెట్టుతున్నారని, కాథలిక్కుల నాయకత్వంలోకల సభుత్వం అధిక సంఖ్యాకులైన బౌద్ధుల భరతం పట్టుతున్నదని ఆయన అన్నారు.

సమితి సాధారణ సమావేశం నుంచి కొంతి లోజులలోనే జరుగబోతున్నందున ప్రత్యేకసమావేశంకోసం ఖర్చుపెట్టవలసిన అవసరం లేదని సభవారు భావించారు. సమితి అజెండాలో ఈ సమస్యకు ప్రాధాన్యం సంపాదించేందుకు తమ తరఫున ప్రయత్నించవలసిందని సింహళ ప్రతినిధి కోరారు.

ప్రభుత్వాధినేతలు, విదేశాంగ మంత్రులు హాజరవుతారు. కాబట్టి సమితి సర్వప్రతినిధి సభలో అయితే వియత్నాం సమస్య పరిష్కారానికి గట్టిచర్యలు తగలవనికూడా సభవారు భావించారు.

టోకియోలో నిరసన ప్రదర్శనలు

టోకియో, సెప్టెంబర్ 3: ఇక్కడి సమూషికైకాన్‌లో జపనీస్ బౌద్ధవాయకులు, మరికొందరు దాదాపు 500 మంది హుటాహుటిగా సభ జరిపి, దక్షిణ వియత్నాంలో బౌద్ధమతస్థులపై సాగుతున్న నిరంకుశచర్యలను ఖండించారు. దక్షిణవియత్నాం అధ్యక్షుడు గోడిన్‌జంకు నిరసనతెల్పుతూ లేఖ పంపేందుకుకూడా తీర్మానించారు.

80 మందివున్న స్విస్ విమానానికి ప్రమాదం

ఇంటిమీద కూలి నిప్పు అంటుకున్నవైనం: ప్రయాణికులందరి దుర్మరణం

జూరిచ్, సెప్టెంబరు 4:

80 మంది ప్రయాణికులతో బయలుదేరిన స్విస్ 'కాడ్వెత్' విమానం ఒకటి నేడు ఆర్గోవ్ రాష్ట్రంలోని ఒక జిల్లాలో

మదరాసు వార్తలు

బస్సు ఛార్జీలు హెచ్చింపు

నగరంలో కనీసరేటు 10 నయాపైసలు

మద్రాస్, సెప్టెంబరు 4: రాష్ట్రంలో బస్సు రవాణాఛార్జీలను మార్పు చేయదలచి ప్రభుత్వము ఒక ప్రకటన ముసాయిదాను జారీ చేశారు. ఈ ప్రకటన ననుసరించి రాష్ట్ర రవాణా అధికారవర్గమ్ బస్సు ప్రయాణాలకు గరిష్ట ఛార్జీలను నిర్ణయిస్తారు.

ప్రకటనలో ప్రతిపాదించిన కొత్తరేట్లు ఇలా వున్నాయి:

(ఎ) పల్లెల్లోని సిఫీర్జల్లో, పట్టణ సర్వీసులనిచేట కిలో మీటరుకు 3 నయాపైసలు. అయితే 12 కిలో మీటర్లలోపు దూరముంకు 30 నయాపైసలకు మించకుండా వసూలు చేయవచ్చును. ఘాట్ రోడ్లలో కిలోమీటరుకు 5 నయాపైసలు అయితే 6 కిలోమీటర్లలోపు దూరానికి 25 పైసలకు మించకుండా వసూలు చేయవచ్చును.

(బి) నగరములోను, పట్టణాల్లోను మొదటి దూరకు 10 నయాపైసలు, ఆతరువాత ప్రతిక స్టేజికి 5 నయాపైసలు నిర్ణయించారు.

(సి) ఎక్స్‌ప్రెస్ బస్సులకు మామూలు రేటుపై 50% అదనముగా వసూలు చేయవచ్చును.

(డి) పుష్పకాలు, సంతలు వగైరాలకు ప్రత్యేకముగా నడిపే బస్సులకు మామూలు రేటుమీద 50% అదనముగా వసూలు చేయవచ్చు.

సెప్టెంబరు 30 వ లేదా ఆ దరిమిలా ప్రభుత్వము ఈ ముసాయిదాను పరిశీలిస్తారు. ఆక్షేపణలు, సూచనలు ఏమైనావుంటే హోం డిపార్టుమెంటు కార్యదర్శికి పంపవచ్చు.

మద్రాస్ శాసనసభా కాంగ్రెసు పక్షం

25 లోపునే నాయకుని ఎన్నిక జరిగేసూచన

మద్రాస్, సెప్టెంబర్ 4: కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సలహా ననుసరించి నూతన నాయకుని విన్నుకునే నిమిత్తము శాసనసభా కాంగ్రెసుపక్ష సమావేశము 25 వ తేదీన లేదా ఆ లోపున జరిగేసూచన వుంది. మొదట్లో 30 వ తేదీన సమావేశము గానాలని నిర్ణయమైంది. గాని ఇప్పుడు ఇంకా ముందుగానే జరుగుతుంది: అయితే నూతన మంత్రివర్గము మాత్రము అక్టోబరు 2 వ తేదీనే ఏర్పడుతుంది.

మహారాష్ట్రకు తాత్కాలిక గవర్నర్

బొంబాయి, సెప్టెంబర్ 4: మహారాష్ట్

సహకారసంఘాలద్వారా సాంద్ర వ్యవసాయం

గోదావరిడెల్టాలో 84 గ్రామాల్లో పథకం అమలుకు నిర్ణయం

(స్పెషల్ రిపోర్టర్)

అమలాపురం, సెప్టెంబర్ 4: సెంట్రల్ డెల్టాలో గ్రామసహకార సంఘాల ద్వారా 84 గ్రామాలలో సాంద్రవ్యవసాయ పథకాన్ని అమలుజరుపుటకు—సహకార విస్తరణాధికారులు, సహకార కేంద్ర బ్యాంకు సూపర్ వైజర్లు, సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం తీర్మానించింది.

గత శుక్రవారం స్థానిక కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో శ్రీ పి. సత్యనారాయణరాజు అధ్యక్షతన పై సమావేశము జరిగినది. రిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ డి. జె. నుబాకరరావు మాట్లాడుతూ సాంద్ర వ్యవసాయ పథకం ప్రధానాంశాలను, ఈ పథకాన్ని విజయవంతంగా అమలు జరిపేందుకు తీసుకోవలసిన చర్యలను వివరించారు.

సాంద్ర వ్యవసాయ పథకం అమలు జరిపే గ్రామంలోని కుటుంబాలన్నిటిని సహకార రంగంలోకి తెచ్చేందుకు వెంటనే చర్యలు తీసుకునేందుకు కూడా సమావేశము తీర్మానించుకున్నది.

కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రధాన కార్యనిర్వహణాధికారి శ్రీ సి గున్నేశ్వరరావు, శ్రీ ఎస్. రామభద్రరాజు, తదితర సహకార సంఘాల ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. 'ఉత్పత్తి పథకాన్ని' అమలు జరిపేందుకు గ్రామ సహకార సంఘాల సభ్యులకు వస్తు రూపేణా ఋణము యివ్వడము ఆచరణ సాధ్యం కాదని భావించబడినది. అందువేత ఎరువులు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు వగైరాలను నిల్వచేసేందుకు తగిన ఏర్పాట్లు జరిగేంతకు, అనగా మొదటి సంవత్సరము సహకార సంఘాల సభ్యులకు వస్తు రూపేణా ఋణం లివ్వాలని పట్టుపట్టరాదని సూచింపబడినది.

వ్యవసాయోత్పత్తి మార్కెటింగ్‌తో ఋణాలకు సంబంధము కల్గించే పథకాన్నిగూర్చి, గ్రామ సహకార సంఘాల ద్వారా వాడకం వస్తువుల సంపిణీచేసే పథకాన్నిగూర్చి కూడా ఈ సమావేశం చర్చించింది. బాగా పనిచేసే కొద్ది సహకార సంఘాల ద్వారా ఈ రెండు పథకాలను ప్రయోగాత్మకంగా అమలు జరిపేందుకు సమావేశం నిర్ణయించింది.

పైసూరు రవాణా సంస్థకు నష్టం

బెంగుళూరు, సెప్టెంబర్ 4: బెంగుళూరు నగరంలో బస్సు సర్వీసును నిర్వహిస్తున్న మైసూరు రవాణాసంస్థకు 1962-63 లో రు 22.93 లక్షల నష్టము వచ్చినదని మైసూరు రవాణాశాఖమంత్రి శ్రీ డి. దేవరాజ ఉర్స్ నిన్న శాసనసభలో తెల్పారు.

రు 1 లక్ష ఖరీదైన దొంగ సొత్తు

బొంబాయిలో కిసమ్స్ అధికారుల స్వాధీనం

బొంబాయి, సెప్టెంబరు 3: పోర్చుగీసు వలస మొజాంబిక్‌నుండి ఘటకుంచిన ఒక భారతీయుని వద్దనుండి కస్టమ్స్ అధికారులు రు 1,31,000 విలువైన భారతద్రవ్యాన్ని స్వాధీనంచేసుకున్నారు.

అతనివద్దనుండి రు 6,000 ఖరీదైన విదేశ వస్తువులను కూడా స్వాధీనంచేసుకున్నారు రాత్రి లూరెంకో మార్కెట్ నుండి ఎస్. ఎస్. కంపాలనౌకలో వచ్చాడు. అతనిని అధికారులు నిర్బంధించారు.

తూర్పు ఆఫ్రికానుండి ఇటలుకువచ్చిన 'స్టేట్ ఆఫ్ బాంబే' తాలూకు సిబ్బందిలో ఒకరిని కూడా పట్టుకున్నారు. అతనివద్దరు 10,000 ఖరీదైన దొంగబంగారం ఉన్నది. అధికారులు దానిని స్వాధీనం చేసుకున్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: అఖిలభారత ఉద్యోగాలకు జరిగే రీక్షలలో 'పర్సనాలిటీ' పరీక్షకు గరిష్ఠపుమార్కులు ఎన్నో, అన్న నిర్ణయం వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రకటిస్తామని దేశీయాంగమంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభకు తెలియజేశారు.

నేపాల్‌రాజు శ్రీ మహేంద్ర ఆగస్టు 31-న శ్రీ నగర్‌కు రాగానే కాశ్మీర్ నదరి-రియాసత్ డా॥ కరన్‌సింహ్ ఆయనకు స్వాగతంచెప్పారు.

ఢిల్లీలో వ్యభిచార నిర్మూలనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: భారత రాజధానిలో వ్యభిచారాన్ని ముమ్మరం చర్యలపై చెలరేగిన వదంతులు ఆరోపణల గురించి ఢిల్లీ పోలీసులు దర్యాప్తుచేస్తున్నట్లు నేడు లోక్‌సభలో దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ రుతి ఎస్. కం దరేఖర్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

ఎవరో కొందరు తాగుబోతులు, వ్యభిచారిణులు వున్నట్లు ఈ దర్యాప్తువల్ల దైవపడింది కాని తీవ్రరూపంలో ఈ దురాచారం లేదని ఆమె అన్నారు.

సహకారశాఖ ఉద్యోగ ఏర్పాటు

'సహకారం'లో డిగ్రీలు, డిప్లొమాలు తీసుకొన్న వారికి ప్రాధాన్యం: రాష్ట్రాలకు కేంద్రం సూచన

విశాఖపట్నం, సెప్టెంబర్ 5: కో-ఆపరేటివ్ సర్వీసుకు సంబంధించిన ఉద్యోగాలకు అభ్యర్థులను నియమించే విషయంలో-కో-ఆపరేటివ్‌లో కోర్సును ప్రారంభించిన విశ్వవిద్యాలయాల నుండి డిప్లొమాలు, పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీలు పుచ్చుకున్నవారికి ప్రాధాన్యత యివ్వవలసిందిగా కేంద్ర సమాజవికాస, సహకార మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరిందని తెలిసింది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలకు పంపిన సర్క్యులర్ పత్రంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో రెండుజట్ల విద్యార్థులు ఉత్తీర్ణులయినారని, ప్రధానంగా కో-ఆపరేషన్‌లోను సంబంధ సబ్జెక్టులలోనూ ఒకజట్టు విద్యార్థులు ఉత్తీర్ణులయినారని ప్రత్యేకంగా పేర్కొనబడినది. ఈ కోర్సులలో ఉత్తీర్ణులయిన విద్యార్థులు కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్లుగాను, పంచాయితీ ఆఫీసర్లుగాను, విస్తరణాధికారులుగాను, ఎస్. ఓ. లుగాను నియామకాలకు అర్హులనికూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టపరచింది.

గవర్నమెంటు ఉద్యోగులపట్ల ప్రజలలో అసంతృప్తి

శ్రీ ముక్తుంమొహిద్దీన్ వివరణ: కృష్ణాజిల్లా సిబ్బందిసంఘానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 2: రోడ్డు రవాణాసంస్థ బస్సులను పరిగా నడపక పోవడం వల్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి ఉన్నదనీ, ఇందుకు బాధ్యత సంస్థలోనూ ఉద్యోగులపైన కీడు ఉన్నదనీ, అసంతృప్తిని తొలగించడానికి అధికారులు కార్మికులు కలసి కృషి చేయాలనీ నిన్న ఇక్కడ కృష్ణా జిల్లా రోడ్డు రవాణాసంస్థ ఉద్యోగుల సంఘ కృష్ణా బ్రాంచి ఆఫీసు ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ ముక్తుం మొహియిద్దీన్ అన్నారు.

రోడ్డు రవాణాసంస్థ పరిశ్రమ జాతీయ సన్నిహిత పథకాన్ని కూటుపడుస్తూ సక్రమ నిర్వహణకు ఆటంకాలు కల్గించేవారు సంస్థలోపల, బయటకూడ ఉన్నారనీ, ప్రయివేటు రంగమే మెరుగనిపించి, అసలు ప్రభుత్వరంగానికి ప్రమాదంతెచ్చే విధానాలు కొనసాగకుండా కార్మికులు చూడాలనీ ఆయన అన్నారు.

బ్రాంచి అధ్యక్షుడు శ్రీ నై. వి. రావు స్వాగతం చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర మోటారు రవాణా కార్మికుల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ సభను ప్రారంభిస్తూ ప్రభుత్వం అంగీకరించిన త్రైపాక్షిక తీర్మానం అమలు కాకపోవడంవల్ల కార్మికులలో అసంతృప్తి కలిగిందన్నారు. విడిభాగాల దొంగతనాలు బాగా జరిగుతున్నట్లు తాము విన్నామని. ఈ విషయంలో యాజమాన్యం చొరవతో అవినీతిని అరికట్టడానికి ప్రయత్నించాలనీ అన్నారు.

శ్రీ ముక్తుం మాట్లాడుతూ ఈ ఏడు రోడ్డురవాణా సంస్థ రు 148 లక్షల లోటు బడ్జెట్‌లో ఉన్నదనీ, దానికి కారణం బడ్జెట్‌పై పన్ను విపరీతంగా పెంచడమనీ అన్నారు.

కార్మికుల సమస్యను తీర్చడంలో అధికారులు వాయిదావేయరాదని కోరారు

కార్పొరేషన్ స్థానిక అధికారులు శ్రీకరుణాకర్, రామచంద్రన్, సత్యనారాయణ, యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. ఎల్. అంజయ్య. టి. వెంకటేశ్వరరావు, ఎం. వి. కుర్దీ ప్రభృతులు కూడ మాట్లాడారు.

ప్రభుత్వరంగంలో ఉద్యోగులు గ్రాట్యుయిటీపై రెండు సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి గ్రాట్యుయిటీ చెల్లింపు విషయంలో రెండు సూచనలు వున్నాయని, అందులో ఏదో ఒకదానిని ఆ పరిశ్రమలు అవలంబించవచ్చునని సంతో ఇచ్చామని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో తెలియజేశారు.

అందులో (1) ప్రావిడెంటుఫండుకు 6¼ శాతం చొప్పున గ్రాట్యుయిటీకింద జమచేయడం ఒక పద్ధతి. (2) గ్రాట్యుయిటీ లేకుండా ప్రావిడెంటుఫండుకు 8 1/3 శాతం చొప్పున జమచేయడం ఇంకొకపద్ధతి.

పుష్పగిరి స్వాములవారి చాతుర్మాస్యదీక్ష విరమణ

వేదపురీశ్వర ఆలయ సందర్శనం

మద్రాస్, సెప్టెంబర్ 4: శ్రీమజగద్గురు పుష్పగిరి శంకరాచార్య చాతుర్మాస్య దీక్షా విరమణ సందర్శనమున (నిన్న) ఉదయం ఏకాంబరేశ్వర అగ్రహారంలో ఊరేగింపు, వ్యాసపూజ, శరదా చంద్రమౌళీశ్వరస్వామివార్లకు ప్రత్యేకపూజలు జరిగాయి. అనేకమంది వచ్చి తీర్థప్రసాదములు స్వీకరించారు 300 మందికి అన్నసంతర్పణ జరిగింది,

సాయంకాలము స్వామివారు సీమోల్లంఘనము, విశ్రమయాత్రకు తిరువాన్మియూర్ వెళ్లారు. వేదపురీశ్వర ఆలయాన్ని సందర్శించారు. గ్రామస్థులు, దేవాలయం అధికారులు పూర్ణకుంభం, ఉపనిషత్పాఠముతో స్వాగతము చెప్పారు.

స్వామివారు వేదపురీశ్వరునిపై క్రింది శ్లోకమును చెప్పి—

"అఖండం సచ్చిదానందం
కామధేను ప్రపోషితం
వేదపురీశ్వరం—వందే
పశ్చిమాశాముఖం శివం"

గ్రామం సుభిక్షంగా వుండాలని ఆశీర్వదించారు. అక్కడనుండి త్యాగరాయనగర్‌లో శృంగేరిమఠానికి విచ్చేశారు. ఇప్పుడు స్వామివారు దాదాపు రెండువారాలు వుండవచ్చును.

బెచూనాపై వెర్వోర్డ్ కన్ను

స్వతంత్ర ప్రతిపత్తిపై బ్రిటన్ వివరణ

ప్రిటోరియా, సెప్టెంబర్ 4: దక్షిణాఫ్రికాలో బ్రిటిష్ ప్రాంతాలైన బచునాలాండ్, బసూటోలాండ్, స్వాజిలాండ్‌లను తాము పరిపాలించగలమని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వోర్డ్ గత రాత్రి తెలియజేశారు.

స్వయంపాలనాధికారం కలబంటూస్తాన్‌లుగా నాటిని పాలించడానికి దక్షిణాఫ్రికా సిద్ధమని డాక్టర్ వెర్వోర్డ్ అన్నారు

బ్రిటన్ ఖండన

వెర్వోర్డ్ ప్రతిపాదనపై విన్సర్ లండన్‌లో విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధితో ప్రస్తావించగా బెచూనాలాండ్, బసూటోలాండ్, స్వాజిలాండ్‌లు దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌కు సంబంధించని స్వతంత్ర ప్రాంతాలని తరు ప్రభుత్వ ప్రతినిధి ఈ వరకే అనేక పర్యాయాలు చెప్పివున్నారన్నారు.

రాజకీయంగా అవి దక్షిణాఫ్రికాలో లోబడని స్వతంత్రప్రాంతాలని గత నవంబర్ 26 న తేదీన సమితిలో బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ చెప్పివున్నారన్నారు.

రంగూన్‌లో నిరసన ప్రదర్శనలు

రంగూన్, సెప్టెంబర్ 3: దక్షిణ వియత్‌నామ్‌లో 4 శాంతి మతస్థులపై జెమ్ ప్రభుత్వం సాగిస్తున్న నిరంకుశ చర్యలను ఖండిస్తూ బర్మా పౌరులు యిక్కడి దక్షిణ వియత్‌నామ్ కాన్సులేట్ జనరల్ ముందు శాంతియుతంగా ప్రదర్శనలు జరిపారు.

ఇంకా అనేకసంస్థలు కూడా జెమ్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని విజ్ఞప్తి చేసినవి.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703.